



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

సోమవారం 22 సెప్టెంబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8

## పౌరులకు 'డబుల్ బొనాంజా'

- జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత
- దేశవ్యాప్తంగా అభివృద్ధి ఇక వేగవంతం
- స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పేదలు, మధ్య తరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి
- దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాలి
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు

3లో






## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

- శ్రీలంక మహిళపై ఈడీ దర్యాప్తు
- భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు
- నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది.

3

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు



- 50 లక్షల ప్రయాణికులకు చేరిక
- వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లింది
- ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు

## చిత్తూచిత్తూల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ

3

- రాష్ట్రవ్యాప్తంగా మొదలైన బతుకమ్మ పండగ సందడి
- ప్రభుత్వ ఆధ్వర్యంలో వరంగల్‌లో ఘనంగా వేడుక
- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి,
- మంత్రులు కొండా సురేఖ, సీతక్క



హైదరాబాద్

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వొప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం - మిగతా2లో



## ప్రభుత్వ భూములెన్ని?!

- పేదలకు పంపిణీ చేసినవి ఎన్ని.. మిగులెంత?
- గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితా నవీకరణ
- ఐదు రకాల ఫార్మాట్లతో వివరాల నమోదు

2

## కొత్త వారికే వీసా వార్షిక రుసుము

- 'హెచ్1బీ' వీసా ఫీజు పెంపుపై వైట్ హౌస్ కీలక ప్రకటన
- నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాలి
- ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే
- ఇప్పటికే హెచ్1-బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదు

3లో



## దంచికొట్టిన వాన

- హైదరాబాద్‌లో పలు కాలనీలు జలమయం
- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో పొంగిన వాగులు
- రాకపోకలు బంద్.. దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలు
- భువనగిరి జిల్లాలో 11.2 సెం.మీ. వర్షపాతం
- పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి
- శ్రీశైలం 10 గేట్లు, సాగర్ 26 గేట్లు ఎత్తివేత
- నేడూ భారీ వర్షాలు.. 25న బంగాళాఖాతంలో అల్పపీడనం

# మిడిల్ క్లాస్‌కు మెలోడీ!

## నేటి నుంచే జీఎస్టీ 2.0




- మధ్యతరగతి ప్రజలకు కాస్త ఆదా
- 5%.. 18%..40%... ఇకపై ఈ మూడే శ్లాబ్‌లు
- కిరాణా సరుకులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ 5 శాతంలోకి
- ఔషధాలు, వైద్య సంబంధ పరికరాలపైనా పన్ను తగ్గింపు..
- బీమా పాలసీ ప్రీమియంలపై పూర్తిగా పన్ను మినహాయింపు
- కుటుంబాన్ని బట్టి నెలకు రూ.1700%-%2200 మిగిలే చాన్స్
- 40 శాతంలోకి సిగరెట్లు, పాన్‌మసాలా, గుట్కా
- సిమెంటు సహా నిర్మాణ సామగ్రిపై తగ్గింపు
- రోడ్లపైకి మరిన్ని చిన్నకార్లు
- 1500 సీసీ దాటిన ఎస్‌యూవీలు, హైఎండ్ కార్లపై 40% పన్ను
- అంతిమ ప్రయోజనాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వం పర్యవేక్షణ

న్యూఢిల్లీ

వివిధ వస్తువులపై సవరించిన కొత్త పన్ను రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రాబోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తు ... జీఎస్టీ 2.0గా పేర్కొంటున్న ఈ సవరణలతో చాలా వస్తువుల ధరలు మారబోతున్నాయి. మధ్యతరగతి భారతావనికి ఈ పన్నుల మార్పు ఎంతో మేలు చేస్తుందని, చాలా వస్తువుల ధరలు తగ్గుతాయని ప్రభుత్వం చెబుతోంది. ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ సైతం ఇదే చెప్పారు. ఈ నేపథ్యంలో అసలు జీఎస్టీ మండలి చేసిన సవరణల వల్ల ఎవరికి లాభం? ధరల్లో హెచ్చుతగ్గులు ఏ రకమైన ప్రభావం చూపబోతున్నాయి సేల్స్‌ట్యాక్స్, వ్యాట్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ సహా పలు రకాల పరోక్ష పన్నులన్నిటినీ తొలగిస్తూ 2017 జూలై నుంచీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) అమల్లోకి వచ్చింది. తక్కువ - మిగతా3లో




## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

- సిద్ధంగా ఉండాలని పోల్ అధికారులకు ఈసీ ఆదేశం
- సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలి
- ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలు
- రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలి
- గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు.

3లో

# గౌరవ్ ఓబి కంపెనీలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు

**మణుగూరు సెప్టెంబర్ 21 (అక్షర రేఖ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగ రేణి నుండి మల్లెపల్లి ఓసి లో నూతనంగా ఓబీ పనులను దక్కించుకున్న గౌరవ్ కంపెనీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం రేణుక అక్షర మహిళా మండలిదకార్యాలయంలో సీనియర్ నాయకురాలు ఎండీ షబానా అధ్యక్షతన సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు పూనం సరోజ మాట్లాడారు. స్థానికుల నుంచి భూములు తీసుకుని ఏర్పాటు చేసిన సిగరేణి ఓబి కంపెనీలలో పక్క రాష్ట్రాల నుంచి వందలాది మందిని తీసుకువచ్చి పనులు చేయిస్తూ స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గౌరవ్ యాజమాన్యం స్థానిక యువతకు, భూములు కోల్పోయి న నిర్వాసిత యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కంపెనీ వద్ద కు ఉపాధి కోసం వెళ్లిన యువకులను ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ మీద సంతకం చేసి తీసుకువస్తేనే ఉద్యోగం ఇస్తానని కంపెనీ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారనీ, ఆయన తన తీరుమార్చుకోవాలన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు కోల్పోయిన వారికీ ఉపాధి లేకుండా చేసిన స్థానిక సింగరేణి అధికారులు ఓబీ కాంట్రాక్ట్ సంస్థకే వత్తాసు పలుకుతూ స్థానిక యువతకు అన్యాయం చేస్తోన్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చిన కూలీలను వెంటనే పంపించి స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓబీ కంపెనీలలో సింగరేణి భూనిర్వాసిత, ప్రభావిత కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు, స్థానికులకు సింగరేణి కార్మిక కుటుంబాలకు చెందిన యువకులకు 80 శాతానికి తగ్గకుండా ఉపాధి కల్పించాలన్న గౌరవ సింగరేణి ఎండి బలరాం ఆదేశాలకు స్థానిక సింగరేణి అధికారులు బేఖాతర్ ఉపాధి కోసం వెళితే నిర్మొహమాటంగా ఉపాధి లేదని గౌరవ్ ఓబి కంపెనీ అధికారులు తిరస్కరిస్తున్నారని, ఓసి ఓబి వెలుగుతీతపనులు టెండర్ పొందిన గౌరవ్ కంపెనీలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కంపెనీసి అండ్ ఎండి ఎన్. బలరాం నాయక్ ను కలసి ఫిర్యా దు చేస్తా మని ఆమె తెలిపారు.యువతకు ఉపాధి కనిపించకుండా అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయం పై ఆదివాసి సంఘాలను సమీకరించి సింగరేణి జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం ఐటిడిఏ పి ఓ ను కలిసి ఫిర్యాదు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు అధ్యక్షులు పూణెం సరోజ, సీనియర్ నాయకులు ఎండి షబానా, కోరిశ్యామల, రెడ్డీబోయిన రేణుక, దేరంగుల సుజత,కన్నాపురం వసంత, డాకూరి. సౌజన్య, కన్నాపురం శైలజ,పాల్గొన్నారు.



## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి



**మణుగూరు సెప్టెంబర్ 21 అక్షర రేఖ న్యూస్ ప్రతినిధి దారెల్లి రాజేష్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ తొలి దశ ఉద్యమము చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిలో చేరి ఆ మంత్రి పదవినే తెలంగాణ కోసం త్యాగం చేసిన మన కొండా లక్ష్మణ్ బాపూజీ చివరి దశలో తెలంగాణ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు నేటి యువత ఆయన ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి నరసింహారావు, సిరిపురం కోటేశ్వరరావు, ఎర్రం రత్నాకర్, తాటి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు, కొరివి బసవయ్య, వెన్నం సత్యనారాయణ, పోలూరి కృష్ణయ్య ,కూచనా మల్లేష్, గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఆమంచి ప్రసాద్, దాసరి అనిల్ కుమార్, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 21, అక్షర రేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెద్దల అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలై తొమ్మిది రోజులు రోజుల పాటు మహిళలు చిన్నపిల్లలు ఒక చోట బతుకమ్మ ను ఉంచి వలియకారంలో బతుకమ్మ ఆడతారు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి తెలంగాణ వేషధారణతో బతుకమ్మలు పాఠశాల ఆవరణలో పరుచుకుని పూల వర్షం కురిపించగా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సాంప్రదాయ గీతాలు పాడుతూ నృత్యం చేశారు.స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ గర్వకారణం. ఇది తల్లిదండ్రులు పిల్లలను ఒకే వేదికపై కలిపే పూల పండుగ అని పేర్కొన్నారు. పిల్లల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం, విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి దివ్య ,మల్లీశ్వరి, ఫిరోజ్ ,జానకిరామ్ ,రామ్ ,తదితరులు పాల్గొన్నారు

## హెగ్డేవార్ దీక్షతో ఆరంభమైన పథం సేవ, క్రమశిక్షణ, భారతీయత కోసం నూటేళ్ల నిరంతర యాత్ర



**జగిత్యాల, సెప్టెంబర్21, అక్షరరేఖ న్యూస్** ఆర్.ఎస్.ఎస్ అనే సంస్థ భారతదేశ చరిత్రలో ఒక శతాబ్ద కాలం పూర్తి చేసింది. 1925లో నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బలీరాం హెగ్డేవార్ ప్రథమ సార్వజనిక సభలో చేసిన ప్రసంగంతో ఈ సంస్థ జన్మించింది. ఆ ప్రసంగంలో ఆయన భారతదేశం ఒక మతపరమైన దేశం కాదు, ఒక జాతి అని స్పష్టం చేశారు. మన దేశం శక్తివంతంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి క్రమశిక్షణ, దేశభక్తి, సాంఘిక సేవా భావం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆరంభ ఉపన్యాసం తర్వాతే స్వయంసేవకుల శ్రేణి పెరిగింది. ఈ శతాబ్ద కాల ప్రస్థానంలో ఆర్.ఎస్.ఎస్ ఎన్నో సానుకూల ఫలితాలను సాధించింది. దేశమంతటా విద్యాసంస్థలు, సేవాసంఘాలు, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కార్యక్రమాలు, భూకంపం, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి విపత్తులసమయంలో లక్షలాది స్వయంసేవకులు ముందుకు వచ్చి ప్రజలకు సాయం చేశారు. 1975లో అత్యవసర పరిస్థితిసమయంలోప్రజాస్వామ్యాన్ని కాపాడే యత్నంలో వారు కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం తరువాత దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యత అనే విలువలను పునరుద్ధరించడంలో ఆర్.ఎస్.ఎస్ విశిష్టమైన పాత్ర పోషించింది. అయితే ఈ ప్రయాణంలో కొంత ప్రతికూలత కూడా లేకపోలేదు. మతపరమైన విభజన ఆరోపణలు, హింసాత్మక సంఘటన ల్లోకొన్నిసార్లు స్వయం సేవకులపై వేర్వేరు రాజకీయ విమర్శలు వచ్చాయి. విమర్శకులు ఆర్. ఎస్.ఎస్ ఒక మతవర్గాన్ని మాత్రమే ప్రోత్సహిస్తుందని ఆరోపించగా, ఆర్.ఎస్.ఎస్ వర్గం మాత్రం ఇది ఏ మతపార్టీ కాదని, భారతీయతను కాపాడటమే తమ ధ్యేయమని చెబుతుంది. ఆచరణలో కొన్ని సందర్భాల్లో ఈ భిన్నాభిప్రాయాలు ప్రతికూల ఫలితాలు తెచ్చినా, శతాబ్ద కాలపు మొత్తం ప్రస్థానాన్ని పరిశీలిస్తే జాతీయ ఏకత్వం పెంచడంలో ఇది ఒక ప్రధాన శక్తిగా నిలిచిందని చెప్పవచ్చు. డాక్టర్ హెగ్డేవార్ మొదటి ఉపన్యాసం లోని ఆలోచన ఇప్పటికీ ప్రతిధ్వనిస్తోంది భారతీయుడిగా గర్వించాలి, దేశం కోసం అంకితం కావాలి, సత్యం, ధైర్యం, నిబద్ధతతో జీవించాలి. ఈ విలువలు కాలగమనంలో కొన్ని విభిన్న ప్రయోగాలకు గురైనా, మూల స్ఫూర్తి మాత్రం జాతీయ చైతన్యాన్ని రగిలించేలా నిలిచింది. శతాబ్ద కాలపు ఆర్.ఎస్.ఎస్ ప్రస్థానం మనందరికీ ఒక ఆత్మపరిశీలన. ఇది మత సంస్థ కాదని, ఒక దేశభక్తి సేవా యాత్ర అని గ్రహించాలి. సానుకూలతలను స్వీకరించి, ప్రతికూలతల నుండి పాఠాలు నేర్చుకుంటూ, భారతీయతను బలపరచే మార్గంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావడం అవసరం. ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

# 108,102,సేవలు మహాద్భుతం

జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ - 108 మరియు 102 సేవలు







**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 21, సిద్దిపేట ప్రతినిధి.** ఏ20 ఏళ్లుగా నిర్విరమంగా 108 సేవలు. ఏ24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108 మరియు 102 సేవలు ఏఅత్యవసర పరిస్థితి ఏదైనా క్షణాల్లో 108 అంబులెన్సు సేవలు ఏవిరామమేరుగని సేవలతో ప్రజల మన్ననలు ఏఆపదలో ఉన్నవారికి అపర సంజీవనిగా 108 ఏకోవిడ్ సమయంలో అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108 ఏఆసుపత్రి స్థాయికి సమానంగా 108 అంబులెన్సు వైద్య సేవలు. సుశిక్షితులైన పారామెడికల్ సిబ్బందితో వైద్య సేవలు. తెలంగాణ ప్రభుత్వ సమన్వయంతో, ఈ ఎమ్ ఆర్ ఐ - గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న (108 అత్యవసర సేవలు) (102 అమ్మ వోడి సేవలు) పట్ల మెదక్, సంగారెడ్డి మరియు సిద్దిపేట ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మనజేర్ షేక్ జాన్ షాహిద్ సేవల ప్రజలకు ముందంజలో ఉండి సేవలందిస్తున్నాయని, సేవందించటంలో ఎటువంటి జ్యాప్యం జరగకుండా తాగు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలతొ తగు సూచనలను స్వీకరించి, సేవలను ప్రజలకు మరింత చేరువలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మెదక్ ఉమ్మడి జిల్లాలో 108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26 మరియు సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 - 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకు సేవలాందిస్తున్నాయని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలపట్ల మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలి మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందని అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు మరియు క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయి అన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా 108 మరియు 102 సిబ్బంది పని చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ , సిద్దిపేట జిల్లా 108 కో ఆర్డినేటర్ హరిరామ కృష్ణ, కొండపాక 108 మెడికల్ టెక్నీషన్ మహేందర్, మరియు శ్రీ కాంత్,

## కేబీఆర్ పార్క్‌లో మనిషి జంతువుల అనుబంధం, జాతీయ పక్షి సంరక్షణకు ప్రాధాన్యం



**(అక్షర రేఖ) జూబ్లీ హిల్స్ సెప్టెంబర్:** 21 కేబీఆర్ నేషనల్ పార్క్‌లో సందర్శకులు ప్రకృతి ఒడిలో ఆనందంగా గడిపారు. పావురాల మధ్య ఆడుకుంటూ, జాతీయ పక్షి నెమలితో స్నేహం పెంచుకుంటూ చిన్నారులు సంతోషంగా గడిపారు. పార్క్‌లో జంతువులు, పక్షులతో మనుషుల మధ్య ఏర్పడిన ఈ అనుబంధం సందర్శకుల్లో విశేష ఆకర్షణగా మారింది. పార్క్ అధికారులు మాట్లాడుతూ జంతువులు, పక్షులతో ఇలాంటి అనుబంధం పెంపొందించడం ద్వారా పిల్లల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సంరక్షణ భావాలు పెరుగుతాయని తెలిపారు. నెమలి వంటి జాతీయ పక్షి సంరక్షణకు, వాటి పెంపకానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని గుర్తుచేశారు. కేబీఆర్ పార్క్‌లోని ఈ దృశ్యాలు మనిషి జంతువుల అనుబంధాన్ని మాత్రమే కాకుండా, జాతీయ పక్షి రక్షణకు కూడా దోహదపడుతున్నాయి.

## జగిత్యాల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ కి ఘనంగా సన్మానం



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్21, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక సామాజిక, ఆర్థిక సేవలు చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న రాజేశుని శ్రీనివాస్ కి భారత ప్రభుత్వం 2025 ఆగస్టు 15వ తేదీన ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును ప్రకటన చేసిన సందర్భంగా జగిత్యాల ప్రజలకు ఎంతో గర్వకారణం దీనిని జనవరి 26 వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేస్తారు అని జగిత్యాల జనఘణమణ సభ్యులు తెలిపారు గత ఎనిమిది సంవత్సరాలుగా జగిత్యాలలో ప్రతిరోజూ నిర్వహించబడుతున్న నిత్య జాతీయ గీతం నిత్య జనగణమన కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులుగా కొనసాగుతూ దేశభక్తిని చాటుతున్న ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ ని నిత్య జనగణమన బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, సెప్టెంబర్ 21, అక్షర రేఖ :** మాడ్రన్ కబడ్డీ రాష్ట అధ్యక్షులు కుంబం రాంరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం హుజూరాబాద్ లో కరీంనగర్ జిల్లా మాడ్రెన్ కబడ్డీ కార్యవర్గాన్ని రాష్ట్ర బాధ్యుడు, ఎన్నికల ఇన్చార్జి ఆరే తిరుపతి సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రబెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శిగా మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బానోతు పరశురామ్, జాయింట్ సెక్రటరీగా బుర్ర అజయ్, కోశాధికారిగా యేముల రవి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు. జిల్లా ఆధ్యకుడిగా ఎన్నికైన సంపత్ రావు మాట్లాడుతూ, జిల్లాలో మాడ్రన్ కబడ్డీని విస్తరించడానికి, క్రీడాకారుల అభ్యున్నతి కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు (ఫౌండర్) కుంభం రామ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగింజల రాజారావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 100 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ సొసైటీల ద్వారా నగదును అందించాలి



**జగిత్యాల, సెప్టెంబర్ 21, అక్షర రేఖ న్యూస్** మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు మత్స్య శాఖ సొసైటీల ద్వారా నగదును అందించాలని జగిత్యాల సొసైటీ డైరెక్టర్ పల్లికొండ రవి వర్మ విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులకు ప్రభుత్వం అందించే ఉచిత చేవ పిల్లల పంపిణీ ఇంకా ప్రారంభం కాకపోవడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై , ఆగస్టు నెలల్లో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేయకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. చేప పిల్లల పంపిణీ ఆలస్యం కావడం వల్ల చెరువులో మత్స్య కార్మికులు డబ్బులు చెల్లించి చేపలు వదిలారని తెలిపారు. ఇప్పుడు చేప పిల్లలు పంపిణీ చేసిన గాని అవి పూర్తిస్థాయిలలో ఎదుగుదల రాక మత్స్యకారులకు నష్టమే జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు మత్స్యశాఖ సొసైటీలకు నగదు అందించి మత్స్యశాఖ సొసైటీల అభివృద్ధికి తోడ్పడాలని మత్స్యకారుల పక్షాన వేడుకున్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి చలో కొత్తగూడెం
# సెప్టెంబర్ 24 జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీని జయప్రదం చేయండి

-ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరి శంకర్



**మణుగూరు సెప్టెంబర్ 21 (అక్షర రేఖ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ది.24/09/2025 నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం కేంద్రంగా సెప్టెంబర్ 24న జరుగు క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం సందర్భంగా ది 21/09/2025 నాడు మణుగూరు మండల పరిధిలో వివిధ ఆదివాసి గ్రామాలలో ఆదివాసి ప్రజానీకానికి కరపత్రాలు అందించడం జరిగింది. దీనిలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఏరియాలలో ఆదివాసి మహిళలకు కరపత్రాలను అందిస్తూ, మండల అధ్యక్షులు సోలం హరి శంకర్ మాట్లాడుతూ , 1950 జనవరి 26 భారత రాజ్యాంగం ద్వారా లంబాడీలను ఎస్టీలుగా గుర్తించలేదు, కేవలం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 9 ( కోయ , గోండు, పరదాన్, నాయక్ పోడ్, కోలం, అంద్, కొండ రెడ్డి, చెంచు, మన్నె వార్) తెగలను మాత్రమే భారత రాజ్యాంగం గుర్తించింది, 1977 సంవత్సరంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో గెలవడానికి, ఎస్సీ ఎస్టీ పార్లమెంటు స్థానాలకు పునవ్యవస్థీకరణ తీసుకొచ్చి, ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత 149 జీవోని జారీ చేయించి అమాయకప్పు ఆదివాసుల గుంపులోకి తోడేళ్లు మందని వదిలిన మాదిరిగా లంబాడీలను ఎస్టీ జాబితాలోకి అక్రమంగా చేర్చారు. అంతేకానీ భారత రాష్ట్రపతి నోటిఫికేషన్ పార్లమెంట్ కమిషన్ లోక్ సభ,రాజ్యసభలో ఎటువంటి చర్చలు జరగకుండానే లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారు. 1961 సంవత్సరంలో ఆదివాసీల జనాభా శాతం 76.93%, లంబాడీల జనాభా శాతం 23.07%. 2024 సంవత్సరంలో ఆదివాసీలో జనాభా శాతం 30% లంబాడీల జనాభా శాతం 70.00% . 1961 నుంచి 2025 వరకు ఆదివాసుల జనాభా 4 లక్షల నుంచి 12 లక్షలు మాత్రమే పెరిగింది. కానీ లంబాడీల జనాభా 96000 నుంచి 40 లక్షలకు ఎలా పెరిగింది ఇది వలసలు కాదా..? ప్రభుత్వానికి తెలియదా..? రాజస్థాన్ మహారాష్ట్ర గుజరాత్ మొదలగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి విపరీతంగా వలసలు వచ్చి మా ఆదివాసి రిజర్వేషన్లు దోచుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల విద్య అభివృద్ధి కొరకు సీబీఎస్ సిలబస్ ఏకలవ్య మోడల్ స్కూల్ లనూ ఏర్పాటు చేస్తే దానిలో70 శాతం అడ్మిషన్లను లంబాడీలు దోచుకుంటున్నారు కేవలం 25 సీట్లు మాత్రమే మా ఆదివాసీలకు అందుతుంది. ఇలా మా విద్య ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లంబాడీలు దోచుకుంటూ , విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో లంబాడి వర్గం వారే ఉన్నత స్థాయిలో ఉంటున్నారు, నిజమైన మా ఆదివాసీలకు దక్కవలసిన రిజర్వేషన్ మొత్తం వారే దోచుకుంటున్నారు. కావున లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొత్తగూడెంలో క్విట్ ఆదివాసి మహా ర్యాలీ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో ఆదివాసి ప్రజానికం విద్యార్థులు యువకులు మహిళలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి వాగు బోయిన శ్రీను, మహిళ కార్యదర్శి చింతం చంద్రకళ, సోలం సుమలత, మణుగూరు డివిజన్ ఉపాధ్యక్షులు సోలం వెంకటరమణ, ఆదివాసీ నాయకులు పాయం నాగరాజు, గ్రామం మహిళలు పాల్గొనడం జరిగింది.

## అమ్మ కృపతో భవానీలకు నిత్యాన్నదానం!!

దైవభక్తితో పాటు సమాజసేవలో తరిస్తున్న మహంకాళి యూత్

దుర్గా దేవి ఆశీస్సులతో ఫరిడవిలుతున్న భక్త సమాజం



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి సెప్టెంబర్ 21 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** అమ్మ కృపతో భవానీలకు నిత్యాన్నదానం చేయనున్నట్లు ఉజ్జయిని మహంకాళి యూత్ వివరాలను ఈరోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది గరుడ సింహవాహిని అవతారంలోని దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతిరోజు విశిష్ట పూజలు, హోమ కార్యక్రమాలు, భక్తి భజనలు నిర్వహించనున్నట్లు, ఈ తేదీలలో దుర్గాదేవి మాల ధరించిన భక్త జనానికి ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా దైవభక్తితో పాటు సమాజసేవలో తరిస్తున్న మహంకాళి యూత్ సేవల పట్ల భక్తులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దైవభక్తిని చాటి చెప్పే విధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల పలువురు ఆకర్షితులై మాలాధారణను సైతం ధరిస్తుండడం కొస మెరుపు.

## మాల సంఘల జె ఎ సి అధ్వర్యంలో సుధీర్ రెడ్డికి వినతి పత్రం అందజేత

వర్గికరణ శాసనబద్దంగా చేయాలి:భాస్కర్



**హైదరాబాద్ (అక్షర రేఖ) సెప్టెంబర్:21** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి మాల జాతిని పూర్తిగా అణిచివేయాలనే కక్షతో ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ప్రవేశపెట్టి ఎస్సీ లోని 59 కులాలు ఉండగా 58 కులాలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని గ్రూప్ త్రీ లో ఉన్న మాల ఉపకులాలకు విద్యా ఉద్యోగాల్లో రోస్టర్ పాయింట్ 22 సృష్టించి విద్యార్థులకు ఉన్నత చదువులు చదవకుండా, ఉద్యోగలు రాకుండా, ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రమోషన్లు రాకుండా ఆన్యాయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలోని 58 కులాలకు జరిగిన అన్యాయంపై.. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 ను వెంటనే సవరించాలని, మాలలకు విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయించాలని 58 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీల నాయకులకు కలుస్తామని మాల సంఘాల జెఎసి నాయకులన్నారు. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న గ్రేటర్) హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి మాల సంఘాల ఆధ్వర్యంలో మాల సంఘాల నాయకులతో ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డినీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనసభ లో చర్చించి న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు కనివేట నర్సింగ్ రావు , మాస శేఖర్ ,కోంద్ర లింగ స్వామి(జానీ), అనుముల వీర, దేవుళ్ళ పురషోతం , మాస దామోదర్, మహేందర్ ,నర్సింగరావు,రెడ్డి మల్ల పెద్ద కృష్ణ. జంగ్లీ కిషన్. సంతోష్. కిషోర్,కొప్పుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు సిద్దిపేట సాయి నగర్లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 21, సిద్దిపేట ప్రతినిధి.** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం బతుకమ్మ పండగ. భాద్ర ప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభం అయ్యే ఈ సంబురాలు తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు. ప్రకృతితో మమేకమై ఈ పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి, చామంతి.. వంటి రంగు రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి .. మహిళలంతా ఒక చోటకు చేరి ఆటపాటలతో సందడి చేస్తారు. నేడు ఆదివారం నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలుకానున్నాయి.బతుకమ్మ అంటే బతుకు అంటే తెలుగులో జీవితం అని అర్థం. అమ్మ అంటే తల్లి అని అర్థం. దీనినే బతుకమ్మ అని అంటారు. అంటే.. జీవితమంతా సంతోషకరంగా సాగిపోవా లనేది ఈ బతుకమ్మ పండుగ ఆంతర్యం. భాద్రప్రద అమావాస్య ని తెలంగాణలో పెత్ర అమావాస్య అంటారు. ఈ రోజున , గుమ్మడి, గునుగు, తంగేడు, పట్టు కుచ్చు, బంతి, చామంతి.. వంటి రకరకాల పువ్వులతో అందమైన బతుకమ్మని పేరుస్తారు. తోలి రోజున పేర్చే బతుకమ్మని ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు. బతుకమ్మని పెర్చేందుకు ఒక రోజు ముందే రకారకాల పువ్వులను సేకరించి.. వాటిని నీటిలో వేసి నిల్వ చేస్తారు. ఇలా ఒక రోజు నిద్ర చేసిన పువ్వులతో బతుకమ్మ మొదటి రోజున పేరుస్తారు. అందుకనే కొన్ని ప్రాంతాల్లో ఎంగిలి బతుకమ్మను పిలుస్తారట. తొలిరోజున పేర్చిన బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ. ఈరోజున తులసి దళాలు,నువ్వులు, పల్లీలు,బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ ఆట పూర్తి అయ్యాక తర్వాత ఈ ప్రసాదాన్ని ఒకరికొకరు వాయనం ఇచ్చి పుచ్చుకోడవంతో మొదటి రోజు బతుకమ్మ పూర్తి అవుతుంది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందంగా ముస్తాబవుతారు. మందా రం, గుమ్మడి, గునుగు, బంతి, చామంతి, సీతమ్మ జడలు వంటి రకరకాల అందమైన పువ్వులతో బతుకమ్మలను పేర్చి.. దేవుని పూజ గదిలో ఉంచి ముందుగా పూజ చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం వాటిని ఊరిలో ఒక చోటకు చేర్చి ఆడిపాడి బతుకమ్మకి స్వాగతం చెబుతారు. ఇలా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ఘనంగా మొదలవుతాయి.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు





**తరిగోప్పుల (అక్షర రేఖ) సెప్టెంబర్:21** మండలంలోని పలు గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మను ఆదివారం సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గడ్డిపువ్వు, చామంతి వంటి రకరకాల పువ్వులు తీసుకొచ్చి బతుకమ్మను పేర్చారు.. ప్రధాన చౌరస్తాల్లో అలంకరించి రాత్రి వరకు ఆడారు. బతుకమ్మ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చెరువులు, ప్రధాన చౌరస్తాల వద్ద ప్రత్యేక లైటింగ్ సౌకర్యం కల్పించారు.

## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు , 26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పండుగ పేరుతో బస్ చార్జీలు పెంచడం తప్పు



**జగిత్యాల,సెప్టెంబర్ 21,అక్షరరేఖ న్యూస్** ప్రజలకు పండగ సంతోషాన్ని లేకుండా చేయడమే ప్రజాపాలననా పండుగ వస్తే చాలు ఆర్టీసీ బస్సు చార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గుచేటు అని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ అన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా పండగ స్పెషల్ బోర్డుగా తగిలించి దసరా బతుకమ్మ లకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 అధిక చార్జీలు వసూలు చేయడం నిజంగానే ప్రజా దోపిడీ అని అన్నారు.అన్ని ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ దసరా పండుగ సమయాల్లో స్వంత ఊళ్ళో కి వెళ్లే ప్రయాణికుల దగ్గర నుండి ముక్కుపిండి చార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని, అదనపు చార్జీలతో ప్రజలకు పెను భారం పడుతుందని అన్నారు.తెలంగాణ ప్రజలకు బతుకమ్మ దసరా పండుగ సంతోషం లేకుండా చేయడమే ప్రజాపాలననా ?ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి అని ప్రశ్నించారు.

## ప్రజా సేవే నా లక్ష్యం అంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిసి ముద్దు బిడ్డ

దేగం సాయన్న



**అక్షర రేఖ న్యూస్( సెప్టెంబర్ 21 నిజామాబాద్ ప్రతినిధి )**నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం సిరికొండ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన ప్రజలకు తన వంతుగా సహాయం అందజేస్తూ గ్రామ ప్రజల మన్ననాలు పొందినారు.గ్రామంలోని వార్డులలో ప్రజలకు ఎంతో ముఖ్యమైన స్థానికసమస్య అయినటువంటి నీటి ఎద్దడి సమస్య తీర్చడానికి ముందుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ బిసి ముద్దుబిడ్డ దేగం సాయిన్న , గ్రామంలో మహిళలు మాట్లాడుతూ మా యొక్క సమస్యను తన సమస్యగా భావించి మన యొక్క నీటి సమస్యను తీరుస్తూ బోర్ లో మోటారు లేకపోవడంతో నీటికోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నామని తెలుసుకొని మా వార్డులో మోటారు, స్టార్టరు ఇచ్చి ఎనిమిదవ వార్డులో నీటి ఎద్దడి తీర్చిన దేగం సాయన్నకు కృతజ్ఞతలు తెలియజేసిన 8వ వార్డు ప్రజలు, మహిళలు, యువకులు.

## గోదావరిఖని ఉపాధ్యాయునికి జాతీయ గౌరవం

నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు చిట్యాల సాహిత్‌కుమార్ ఎంపిక




**అక్షర రేఖ గోదావరిఖని /పెద్దపల్లి సెప్టెంబర్ 21 (జిల్లా ప్రతినిధి** నాగండ్ల రవి కుమార్): గోదావరిఖని కి చెందిన సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు చిట్యాల సాహిత్‌కుమార్ ప్రతిష్టాత్మక నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025కు ఎంపికయ్యారు. ఈ అవార్డును శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న హైదరాబాద్ లకడీకపూల్‌లోని భాస్కర ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతీ ఏడాది దేశవ్యాప్తంగా అత్యుత్తమ బోధన పద్ధతులు, సృజనాత్మక ఆవిష్కరణలు, విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డును అందజేస్తుంది. ఈ ఏడాది ఎంపికైన వారిలో సాహిత్‌కుమార్ గారు కూడా ఒకరు కావడం గోదావరిఖని ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. దశాబ్దాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్న సాహిత్‌కుమార్, ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకు ప్రత్యేకమైన బోధన పద్ధతులను అభివృద్ధి చేశారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన శక్తి పెంపొందించడంలో ఆయన కృషి ప్రశంసనీయం. పలు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లు, శిక్షణా శిబిరాల్లోనూ తన అనుభవాన్ని పంచుకుంటూ సహచర ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక విద్యా కి శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖని విద్యా వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## నిరు పేద విద్యార్థికి ఖమ్మం లయన్స్ క్లబ్ చేయూత

డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ల్యాప్టాప్, నగదు అందజేత



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో ఫిజిషియన్,ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి అండగా నిలిచారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలలో ముందు ఉన్న లయన్స్ క్లబ్ నిర్వహకులు ఆదివారం ఖమ్మం నగరంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాణోత్ గీతిక అనే నిరుపేద విద్యార్థికి చేయూతను అందించారు. విద్యార్థిని చదువుకు అవసరమయ్యే విధంగా రూ. 40 వేల విలువగల ల్యాప్ ట్యాప్ ను,ఫీజు నిమిత్తం రూ.21,500 నగదును నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం విద్యార్థికి అందజేశారు. ల్యాప్ టాప్ ను లయన్ మోతుకూరి మురళీధర్రావు కూతురు బి.మౌనిక చె అందించగా నగదును క్లబ్ సభ్యులు సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్. సభ్యులు డాక్టర్. ఏ.రాఘవరెడ్డి, మోతుకూరి మురళీధర్రావు, క్లబ్ కార్యదర్శి ఎం. దు నాగేశ్వరరావు, కోశాధికారి ఎన్. కృష్ణమూర్తి, కే. విశ్వేశ్వరరావు, ఏ.గోవర్ధన్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**జగిత్యాల, సెప్టెంబర్21,అక్షరరేఖ న్యూస్ ఇయ్యాల బావ** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ సమీపంలోని డాక్టర్ రాజవీర్ ఏరియా సమీపంలో జై గణేష్ భక్త మండలి వారి ఆధ్వర్యంలో ఘనమగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ ను తయారు చేసి వేడుకలను మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ కల ఉట్టి పడేలా కోలాటలతో కాలని మహిళలు ఒకేచోట చేరి బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు

# షిర్డీ సాయి దేవస్థానం లో అంగరంగా వైభవముగా దేవి నవరాత్రులు

**అక్షర రేఖ న్యూస్, సెప్టెంబర్ 21, సిద్ధిపేట ప్రతినిధి** శ్రీ దేవి శరన్నవరాత్రులు శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం, సాయి విద్యానగర్, సిద్ధిపేటలో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుగును. కావున మీరు అందరూ శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరు. ప్రతి రోజు నిర్వహించే పూజా కార్యక్రమాలు తేదీ 22- 9-2025 సోమవారం సాయంత్రం 6 గంటలకు పూజా కార్యక్రమం మొదలవుతుంది. శైలపుత్ర దేవి, బాలా త్రిపుర సుందరి అలంకరణ,కలశ స్థాపన పూజా కార్యక్రమాలు ప్రారంభం. తేదీ 23-9-2025 మంగళవారము రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము బ్రహ్మచారిని, అన్నపూర్ణాదేవి అలంకరణగాజుల పూజ, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. 24-9-2025 బుధవారము రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము చంద్రగంట గాయత్రి మాత అలంకారణ 51 రకాల ప్రసాదం మధ్యాహ్నం 12 గంటలకు కన్య పూజ సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 25- 9-2025 గురువారము రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము కూష్మాండమహాలక్ష్మి దేవి అలంకరణ. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 26- 9-2025 శుక్రవారం రోజున 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ ఉదయం 11 గంటలకు కుంకుమ పూజ, మద్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 27- 9-2025 శనివారం రోజున పూజా



కార్యక్రమాలు హోమము భువనేశ్వరి మాత అలంకారణ శాకాంబరి అలంకరణ. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 28- 9-2025 ఆదివారం రోజున పూజా కార్యక్రమాలు హోమము కాత్యాయని భవాని మాత అలంకరణ . సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. సాయంత్రం 7 గంటలకు చండీ హోమము తేదీ 29- 9-2025 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు పూజా హారతి. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 30- 9- 2025 మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము దుర్గాష్టమి మహాగౌరీ దుర్గాదేవి అలంకరణ సుహాసిని పూజ. సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణ. తేదీ 1- 10- 2025 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు హోమము సిద్ధిరాత్రీ దేవి మహిషాసుర మర్దిని అలంకరణ పూర్ణాహుతి . సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా దేవి సహస్ర నామా పారాయణం. తేదీ 2- 10- 2025 గురువారం రోజున ఉదయం 9 పూజా కార్యక్రమాలు హోమము అపరాజిత దేవి దేవి రాజరాజేశ్వరి మాత అలంకరణ శమీపూజ( విజయదశమి)లి తేదీ4-10-2025 శనివారం రోజున అమ్మవారి ఊరేగింపు నిమజ్జన కార్యక్రమం కలదు.కావున సమస్త భక్తులందరూ అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు.

## పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 21(అక్షర రేఖా న్యూస్):** జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మలు నిమ్మజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ కాంక్షించారు.

## చెస్ పోటీలకు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**జగిత్యాల జిల్లా, సెప్టెంబర్21అక్షర రేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ స్కూల్ కు చెందిన లవిత్ అనే విద్యార్థి అండర్ - 14 చెస్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈయన ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ రవి ప్రసాద్- శ్రీదేవి మరియు అధ్యాపక బృందం లవిత్ ను అభినందించారు

## ఘనంగా కాదంబరి కిరణ్ స్థాపించిన 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం





?? నటుడు కాదంబరి కిరణ్ స్థాపించిన 'మనం సైతం'
?? 12 వసంతాలుగా 'మనం సైతం' నిరంతర సేవలు
?? తెలుగు ఫిలించాంబర్‌లో పుష్కర మహోత్సవం
?? పాల్గొన్న సినీ రాజకీయ ప్రముఖులు
?? కాదంబరి కిరణ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు

**హైదరాబాద్:** నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మనం సైతం' ఫౌండేషన్ పుష్కర మహోత్సవం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. పన్నెండేళ్లుగా సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఈ ఫౌండేషన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. నిరంతరం కాదంబరి కిరణ్ చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ మాట్లాడుతూ, "సీనియర్ జర్నలిస్ట్ జీ. కృష్ణ గారి శిష్యుడిని. ఆ మహనీయుడి స్ఫూర్తితోనే సమాజిక సేవ ఆలోచన వచ్చింది. 12 ఏళ్లుగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాల్లో ఎందరో మహానుభావులు ఆశీర్వదించారు. మద్దతు తెలిపారు. వారందరి సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నాం" అని అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, "కరోనా సమయంలో వందలాది కుటుంబాలకు కాదంబరి కిరణ్ సాయం చేశారు. అవసరమైన కిట్లు అందించారు. అప్పటి నుంచి కిరణ్ గారు నాకు పరిచయం. రాజకీయాలకు సామాజిక సేవలకు సంబంధం లేదు. భారతీయుల్లో సేవా భావం ఉంటుంది. కిరణ్ సేవలకు మా మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి మాట్లాడుతూ, "సమాజంలో ఒకరికొకరు తోడైతేనే మనుగడ ఉంటుంది. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ పన్నెండేళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న సైతం ఫౌండేషన్ టీమ్‌కు, ఫౌండర్ కాదంబరి కిరణ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు. మీ సేవలు నిరంతరం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. మా మద్దతు మీకు ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు. ఫిలిం నగర్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ, "మనం సైతం ఫౌండేషన్ పుష్కర కాలం నుంచి ఇలా సేవలు చేయడం మామూలు విషయం కాదు. ముమ్ముందు చేసే సేవా కార్యక్రమాలకు నా మద్దతు ఉంటుంది" అని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, "కాదంబరి కిరణ్‌తో పాటు నేను కూడా జీ. కృష్ణ గారి శిష్యులం. మనసు పెట్టి చేసే పనిని ఆర్ట్ వర్క్ అంటారు. హార్డ్ వర్క్ కాకుండా ఆర్ట్ వర్క్‌తో కాదంబరి కిరణ్ సమాజ సేవ చేస్తున్నారు. సమాజం కోసం ఎంతో కొంత సేవ చేయాలని కోరుకునే కిరణ్‌కు మనందరి సపోర్ట్ ఉండాలి" అని అన్నారు. సినీ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఆపదలో ఉన్నవారికి సేవ చేస్తే భగవంతుడు మనకు మేలు చేస్తాడు. కిరణ్‌కు దేవుడు మంచి మనసు ఇచ్చాడు" అని పేర్కొన్నారు. టీవీ9 జర్నలిస్ట్ ప్రుథ్వి మాట్లాడుతూ, "కరోనా సమయంలో ఆయన సేవా కార్యక్రమాలు నేను ప్రత్యక్షంగా చూశాను. ఎంతో మందికి నిత్యావసరాలతో పాటు ఆర్థిక సహాయం చేశారు" అని కొనియాడారు. జర్నలిస్ట్ సాయి మాట్లాడుతూ, "సినిమా వాళ్లు సాధారణంగా తమ ప్రచారాన్ని, ఎదుగుదలను కోరుకుంటారు. కానీ కాదంబరి కిరణ్ సమాజం కోసం నిరంతరం సేవ చేస్తారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి" అని అన్నారు. టీవీ5 మూర్తి మాట్లాడుతూ, "ప్రపంచంలో ఎన్నో సంస్థలు ఉన్నా, కాదంబరి కిరణ్ మనలో ఉన్న మనిషిని గుర్తు చేస్తున్నారు. ఎవరికైనా కష్టం వస్తే కన్నీళ్లు వస్తాయి. కానీ మనిషికి కష్టం వస్తే కాదంబరి కిరణ్ వస్తాడు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, టీవీ5 మూర్తి, సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్, ఏఎన్ఎన్ ఛానల్ సీఈఓ కంది రామచంద్ర రెడ్డి, ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, జర్నలిస్ట్ సాయి, టీవీ9 ప్రుథ్వి, కాజా సూర్యనారాయణ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, అశోక్ కుమార్, సురేష్ కొండేటి, టీఆర్ఎస్ రాఘవ, సాంబశివరావు, డీవీ రావు తదితరులు పాల్గొన్నారు. పీఆర్వో: కడలి రాంబాబు, దయ్యాల అశోక్.

## చీకట్లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



**రఘునాథపల్లి / అక్షర రేఖ) సెప్టెంబర్22** రఘునాథపల్లి మండలములోని పొట్టి గుబ్బడి తాండ సోమరాజు పల్లి గ్రామంలో చీకట్లనే బతుకమ్మ ఆడారు విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడ్డ మహిళలు వీధిలైట్లు లేవు అని గ్రామ కార్యదర్శి కి చెప్తే పట్టించుకోవడం లేదు వీధిలైట్లు వేస్తే బాగుంటదని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

కలెక్టరేట్ లో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. కలెక్టరేట్ లో మహిళలు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ, ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న, సీడీపీవో లు, కలెక్టరేట్ మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుంది

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 21(అక్షర రేఖా న్యూస్):** సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. రామాయంపేట మండల పరిధిలో డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు. ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.

## డే కేర్ సెంటర్ ని ప్రారంభించిన ఎస్ ఐ.పుష్పాల రామారావు..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** వైరా మండలం, గన్నవం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో డే కేర్ సెంటర్ ను వైరా ఎస్ ఐ.పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత మీ పిల్లలను సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించే ఈ స్టడీ సెంటర్కి పంపించే భాద్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, డే కేర్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసిన సంస్థ నిర్వాహకులు ఆదూరి మణి, ఆనందం దంపతులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, మణి మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో ఉన్న పేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన హోమ్ వర్క్ ను ఈ డే కేర్ సెంటర్ లో చేయించడం జరుగుతుందని. అందుకోసం గ్రామంలో డిగ్రీ చదివిన టీచర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా సాయంత్రం సమయంలో పిల్లలకు పౌష్టిక ఆహారం ఉచితంగా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు పనికి వెళ్ళి సాయంత్రం 6,7 గంటలకు ఇంటికి చేరుకోవడం వలన పిల్లలు బయట రోడ్లపై తల్లిదండ్రులు వచ్చేవరకు తిరుగుచున్న వారు ఈ డే కేర్ సెంటర్ లో మా సంరక్షణలో ఉంటారని వారు తెలిపారు. అందుకొరకు ఇద్దరు టీచర్ లను, ఒక ఆయా ను, నియమించడం జరిగిందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. అనంతరం ఎస్ ఐ రామారావు ని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారుమంచి ప్రమీల, కారుమంచి రాధ, కారుమంచి లేయమ్మ, ఆదూరి ముత్తమ్మ పాల్గొన్నారు.

## మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ





**రాయికల్ మండలం, ఇటిక్యాల గ్రామం సెప్టెంబర్21 అక్షర రేఖ న్యూస్** ఇటిక్యాల గ్రామంలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా పద్మశాలి సంఘం భవనం వద్ద మాజీ సర్పంచ్ సామల లావణ్య వేణు, మహిళా సంఘాల సభ్యులు అందరూ కలిసి బతుకమ్మను తీరకపువ్వులతో అందంగా పేర్చి అందరూ కలిసి బతుకమ్మ ఆడడం జరిగింది..

# ఫోటో ఎక్స్పో లో పాల్గొన్న మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫీ సభ్యులు...

ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి

ఫోటో ఎక్స్పో ప్రదర్శన అద్భుతం..

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, సెప్టెంబర్ 21(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సభ్యులు హైదరాబాద్ ఓం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల ఈక్విప్మెంట్లు మరియు నూతన టెక్నాలజీ యొక్క స్టాల్స్ దేశంలోని అనేక ప్రాంతాల నుంచి వచ్చిన కంపెనీలు పాల్గొని వారి యొక్క ఉత్పత్తులను విక్రయించుకోవడం అలాగే ఫోటోగ్రాఫర్లకు వివరించడం జరిగినది దేశంలోనే మూడవ అతిపెద్ద ఫోటో ఎక్స్పోగా ఈ ఈ కార్యక్రమానికి విచ్చేసిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇతర రాజకీయ ప్రముఖులు,మీడియా ప్రముఖులు సినీ రంగ దర్శక నిర్మాతలు, కెమెరా నిపుణులు పాల్గొని ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ కార్యవర్గ సభ్యులు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్ ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్ కోశాధికారి కూచన శ్రీధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్ ఉపాధ్యక్షుడు నవ్య రామకృష్ణ , లక్ష్మణ్, జాకీర్ మరియు ఇతర మండలాల నుండి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యవర్గ సభ్యులను రాష్ట్ర సంఘం సన్మానించారు. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ మెదక్ జిల్లా కేంద్రంలో ఫోటో భవనం గురించి అడగడం జరిగినది దానికి వారు త్వరలోనే మీ స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తాను అని తెలిపినారు. దీనికి మంత్రివర్యులకు జిల్లా సంఘం నుండి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఫోటో టెక్ అభిమన్యు , ఎడిట్ పాయింట్ ఇండియా ఇప్పలపల్లి రమేష్ ఆర్గనైజర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వందే భారత్ ఆర్గనైజేషన్ ఎడిట్ పాయింట్ రమేష్ మెదక్ జిల్లా మండల అధ్యక్షులకు




ఉత్తమ సేవా పురస్కారం అవార్డులను ప్రధానం చేశారు. మెదక్ జిల్లా సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది , ఎక్స్పో రెండవ రోజు మెదక్ మండలం నూతన కమిటీ అధ్యక్షుడు సురేందర్ కార్యదర్శి హరీష్ కోశాధికారి శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి ఎక్స్పో విజిట్ చేయడం జరిగినది.

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** కళాశాల ఆవరణలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సేకరించిన ఆకులు మరియు పువ్వులతో ప్రకృతికి హాని కలిగించే రంగులను వాడకుండా కళాశాల లేడీ ఫ్యాక్టరీ మరియు విద్యార్థినులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా సుందరికరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కోలాటాలతో పాటలతో మరియు డీజే తో బతుకమ్మ పాటలకు డాన్సులు వేస్తూ కళాశాల ఆవరణకు మంచి శోభ ని తీసుకొని వచ్చారు. కళాశాలలో బీ.టెక్, ఎం.టెక్, ఎం.బీ.ఏ, ఒకేషనల్, పాలిటెక్నిక్ డిప్లమా, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ మరియు తదితర వివిధ రకాల కోర్సులతోపాటు న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కళాశాల ఖమ్మం నగరానికి పరిచయం చేస్తూ తద్వారా బహుళజాతి కంపెనీలని కళాశాలలకు రప్పించి విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఇస్తున్నామన్నారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలో ఏ సబ్జెక్ట్ లో నైనా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు కళాశాల నందు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ఎక్స్పీరియన్స్ బోధన సిబ్బంది తో ప్రైవేట్ కార్పొరేట్ హైదరాబాద్ కళాశాలలకు దీటుగా మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినులు పావని, యామిని, సమత, సంధ్య, నాగమణి, చైతన్య, రక్షిత, స్రవంతి, దీక్షిత శ్రీ సాయి ఆట పాటలతో బతుకమ్మ ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి ప్రసాద్, శ్రీనివాస్, కళాశాల ఏవో చిరంజీవి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ చైతన్య , డిడియుజికెవై కళాశాల సిబ్బంది చరణ్, కోటి, రేష్మా, రమాదేవి, ఈశ్వరి, హేమలత విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్సురాబాద్ ప్రజలకు అండగా యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి వరద నీరు చేరి మన్సురాబాద్ డివిజన్ లోని పలు కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని తెలుసుకున్న మనసురాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి ఆయా కాలనీలో పర్యటించి వారికి ధైర్యాన్ని నూరి పోశారు. ఇళ్లలోకి నీరు చేయడంతో పెద్దలతో పాటుగా పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, తాత్కాలికంగా వారిని మరో చోటికి పంపించారు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు కొంత ఆర్థిక సాయం చేయడంతో పాటు, మరికొందరికి నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా జక్కిడి రఘువీరారెడ్డి మాట్లాడుతూ తనను మీ కుటుంబ సభ్యుడి గానే భావించాలని అర్ధరాత్రి అయిన ఆపద వస్తే తనను కలుసుకోవడానికి సంకోచించవద్దన్నారు

## ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కిన ఖమ్మం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం




విద్యాశాఖ అధికారులు మూగవారేనా?

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** దసరా సెలవులు పాటించని ప్రైవేట్ పాఠశాలల ఎదుట ధర్నాలు చేపడుతాంలి వెంకటేష్ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసి సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించింది. అయినప్పటికీ ఖమ్మం జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా, దౌర్జన్యంగా ప్రభుత్వం చెప్పిన నిబంధనలను ఉల్లంఘిస్తూ బలవంతపు పాఠశాల ల ఖమ్మంజిల్లాప్రధానకార్యదర్శి వెంకటేష్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పై వారు ఆవేదనవ్యక్తంచేశారు. స్థానిక సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో రామనరసయ్య విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన పి డి ఎస్ యూ ఖమ్మం డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా వారు. మాట్లాడుతూ విద్యార్థులపై లాభాల దాహంతో ఈ ప్రైవేట్ యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ! విద్యార్థుల సెలవు హక్కులను ధిక్కరించడం తో పాటు విద్యార్థుల పట్ల మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల పట్ల జిల్లా కేంద్రంలో ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యల నిరాంకుశ వైఖరి ఎలా ఉందొ అర్థం అవుతుంది అని వారు అన్నారు. చదువుల పేరుతో విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు మలచే విధానానికి విద్యార్థి సంఘం ఏ విధంగానూ సాహించదాన్నారు. జిల్లా కేంద్రంలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ అక్రమాలను తెలిసీనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనంగా కూర్చున్నారో? విద్యార్థుల హక్కులు ఉల్లంఘింపబడుతున్నప్పుడు అధికారుల నోళ్ళలో తాళాలు వేసుకున్నట్లుగా ఉన్న పరిస్థితి సహించదగినది కాదన్నారు. అధికారులు ఎవరి ఒత్తిడికి లొంగి ఇంత పెద్ద అన్యాయానికి కళ్ళుసమ్మేస్తున్నారు?అని ప్రశ్నించారు. కావున తక్షణమే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలు ప్రభుత్వం జరిచేసిన ఉత్తర్వులు ప్రకారం పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని లేని పక్షం లో అ పాఠశాలల ఎదుట మేము పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఈ పోరాటాన్ని జిల్లా వ్యాప్తంగా మేము మరింత ముమ్మరం చేస్తాం అని వారు ఎచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి పృథ్వి నాయకులు సందీప్, అశోక్, పేర్ల వెంకటేష్, స్టాలిన్, నరేందర్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోనున్న బొగ్గు ఉత్పత్తి?

**మంచిర్యాల :** సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శ్రీరాంపూర్ ఓసీపీ తీవ్ర సంక్షోభంలోకి వెళ్లనుంది. నెల రోజుల నుంచే మట్టి తవ్వకాలు, రవాణా(ఓవర్ బర్డెన్) పనులను సీఆర్ఆర్ సంస్థ నిలిపివేసింది. ఇదే ఓసీపీలో ఓవర్ బర్డెన్ పనులు చేసే మరో సంస్థ జీవీఆర్ కూడా పని చేయలేమంటూ నెల రోజుల ముందే సంస్థకు, పని చేసే కార్మికులకు నోటీసులు ఇచ్చింది. దీంతో అక్టోబర్ 1వ తేదీ నుంచి ఓసీపీలో రెండు కాంటాక్ట్ సంస్థలు మట్టి తవ్వకాలు చేసే పరిస్థితి కనిపించడం లేదు. రెండు సంస్థలు చేతులెత్తేయడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం నెలకున్నది. దీంతో అధికారులు మరో టెండర్కు డీపీఆర్ పూర్తి చేసి సింగరేణి యాజమాన్యానికి పంపించారు. ఆగమేఘాల మీద టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి, అగ్రిమెంట్ చేసుకొని పనులు ప్రారంభించడానికి కనీసం నాలుగు నెలల సమయం పట్టనుంది. ఓసీపీలో ఇలా పూర్తిస్థాయి సంక్షోభం రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**తొలిసారి దెబ్బకొట్టిన రెండు టెండర్ల విధానం**

సింగరేణి వ్యాప్తంగా బొగ్గు దాదాపు 80 శాతం ఓసీపీల నుంచే వస్తున్నది. ఇందులో కాంటాక్ట్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయి. ఇలా ఓసీపీల్లో మట్టి తవ్వకాలు, రవాణా చేసేందుకు గతంలో ఒకే కాంటాక్ట్ సంస్థకు టెండర్ అప్పగించే వారు. ఒకవేళ ఆ ఒక్క సంస్థ పని చేయని పరిస్థితుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండేందుకు యాజమాన్యం ప్రత్యామ్నాయంగా రెండు టెండర్ల విధానాన్ని అమలు చేస్తూ వస్తున్నది. దీంతో ఒక్కో ఓసీపీలో రెండేసి సంస్థలకు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నారు. అంటే సింగరేణి వ్యాప్తంగా 20 ఓసీపీల్లో 40 కాంటాక్ట్ సంస్థలు మట్టి తవ్వకాలు, రవాణా చేస్తున్నాయి. దీంతో ఒక సంస్థ పనులు ఆపేసినా, రెండో సంస్థ ఆ పనులు చేస్తున్నది. శ్రీరాంపూర్ ఓసీపీలో తొలిసారి రెండు కాంటాక్ట్ సంస్థలు పని చేయలేమని చేతులు ఎత్తేయడంతో సంస్థకు తీవ్రమైన నష్టం వాటిల్లనుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తుతాయని యాజమాన్యం గ్రహించపోవడం, అనుభవం లేని సంస్థలకు టెండర్లు అప్పగించడం, మట్టి తవ్వకాలు, బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తక్కువకు కోట్ చేయడంతోనే ఇబ్బందులు**

శ్రీరాంపూర్ ఓసీపీలో 722.75 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, రవాణా చేసేందుకు టెండర్ పిలిచారు. ఇందుకు రూ.332 కోట్లకు సీఆర్ఆర్ సంస్థతో అగ్రిమెంట్ చేసుకున్నారు. టెండర్ సమయంలో సింగరేణి యాజమాన్యం క్యూబిక్ మీటర్కు రూ.53 ధర ఆఫర్ చేయగా, సీఆర్ఆర్ సంస్థ మైనస్ కోడ్ చేస్తూ రూ.43కే క్యూబిక్ మీటర్ తవ్వేందుకని టెండర్ దక్కించుకుంది. గడిచిన ఐదు నెలల్లో సీఆర్ఆర్ సంస్థ 80 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలకు కేవలం 51 లక్షలు క్యూబిక్ మీటర్ల(63శాతమే) మట్టి తవ్వింది. టార్గెట్ చేరుకోకపోవడం, పనులు భారంగా మారడంతో దాదాపు రూ.40 కోట్లు నష్టపోయామని, ఇక మేము పనులు కొనసాగించలేమని ఆగస్టు 24వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో పనులు నిలిపివేసింది. జీవీఆర్ సంస్థ మూడేండ్ల కాలపరిమితికి 496 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, రవాణాకు సంస్థ ఆఫర్ చేసిన రేట్ రూ.49కి మైనస్ టెండర్ రూ.41లకు వేసి టెండర్ దక్కించుకున్నది. దీంతో ఏడాది కాలంగా నష్టాల్లోనే నెట్టుకొస్తున్నామని, అక్టోబర్ నుంచి పనులు చేయలేమంటూ యాజమాన్యంతో పాటు కార్మికులకు నోటీసులు జారీ చేసింది. ఈ రెండు సంస్థలకు గతంలో బొగ్గు పరిశ్రమల్లో పని చేసిన అనుభవం లేదు. తక్కువకు టెండర్ కోట్ చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శ్రీరాంపూర్ ఓసీపీలో రోజు 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు, 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి. ప్రస్తుతం రెండు సంస్థలు చేతులు ఎత్తేయడంతో యాజమాన్యమే ఆ పనులు చేపట్టాల్సిన దుస్థితి నెలకొన్నది. సింగరేణి సంస్థకు కేవలం బొగ్గు తీసి రవాణా చేసే సామగ్రి, మ్యాన్ పవర్ మాత్రమే ఉండడంతో ఎంత కష్టపడినా రోజుకు రెండు వేల టన్నుల నుంచి మూడు వేల టన్నుల బొగ్గు మాత్రమే తీయగలరు. అంటే ప్రతి రోజు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తక్కువ అవుతుంది. ఇలా నెల రోజులకు దాదాపు రూ.100 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడనున్నది. మూడో టెండర్ దక్కుంచుకొని కాంట్రాక్ట్ సంస్థ పనులు చేపట్టడానికి నాలుగు నుంచి ఐదు

## గిరిజన ఆశ్రమ పాఠశాలను కల్లూరులోనే కొనసాగించాలి..

ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇస్తున్న ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** కల్లూరు మండల కేంద్రంలోని కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నందు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, గౌర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత ధర్మసోత్.దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి వినతి పత్రం అందించారు. దశరథ్ నాయక్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కల్లూరు లోని ఎన్ఎస్పి ఆవరణలో సబ్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో పేద గిరిజన విద్యార్థిని లకు విద్యాబోధన కొరకు గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రారంభించారు .ఆనాడు అన్ని సౌకర్యాలు విద్య బోధన పాఠశాల అన్ని సౌకర్యాలను దానిలోని ప్రారంభించి విద్యా బోధన అందిస్తున్నారు. క్రమేపి బాగానే ఉన్నా ఆగస్టు 4 నుంచి ఆ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థత అస్వస్థతకు గురయ్యారు. క్రమేపి మొదటిగా సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయగా రెండవసారి వారం రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురికాగా వంట చేసే వారిని బదిలీ చేశారు. సస్పెన్షన్ బదిలీలుకే పరిమితమై పూర్తిస్థాయిలో విచారణ చేయకుండానే మద్యకాలంలో ఐటీడీఏ పిఓ కల్లూరు సబ్ కలెక్టర్ లు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు .అట్టి విచారణలో మౌలిక వసతులు కొరకు 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన తర్వాత మళ్లీ అకస్మాత్తుగా ఆశ్రమ పాఠశాలను కల్లూరు నుంచి సత్తుపల్లికి తల్లిస్తారని జీవో పాస్ చేసినారు అట్టి ఆశ్రమం పాఠశాలను సత్తుపల్లి కి తరలించకుండా కల్లూరు రెవెన్యూ డివిజన్ లోనే ఉంచాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్. మట్టా రాగమయి దయానంద్ కి వినతిపత్రం అందించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు రెవెన్యూ డివిజన్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను. సత్తుపల్లి తరలించకుండా. ఐటీడీఏ పీవో రాహుల్ తో మాట్లాడి కల్లూరు రెవిన్యూ డివిజన్ లోనే ఉంచుతామని వారు అన్నారు. గిరిజన నాయకులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గూగులోత్ కృష్ణ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నందు నాయక్, కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నందు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, భూక్య శీను నాయక్ బానోత్ వెంకటేష్ నాయక్, బానోత్ రవి, పాల్గొన్నారు.

## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 21** కళాశాల ఆవరణలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సేకరించిన ఆకులు మరియు పువ్వులతో ప్రకృతికి హాని కలిగించే రంగులను వాడకుండా కళాశాల లేడీ ఫ్యాక్టరీ మరియు విద్యార్థినులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా సుందరికరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కోలాటాలతో పాటలతో మరియు డీజే తో బతుకమ్మ పాటలకు డాన్సులు వేస్తూ కళాశాల ఆవరణకు మంచి శోభ ని తీసుకొని వచ్చారు. కళాశాలలో బీ.టెక్, ఎం.టెక్, ఎం.బీ.ఏ, ఒకేషనల్, పాలిటెక్నిక్ డిప్లమా, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ మరియు తదితర వివిధ రకాల కోర్సులతోపాటు న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కళాశాల ఖమ్మం నగరానికి పరిచయం చేస్తూ తద్వారా బహుళజాతి కంపెనీలని కళాశాలలకు రప్పించి విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఇస్తున్నామన్నారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలో ఏ సబ్జెక్ట్ లో నైనా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు కళాశాల నందు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ఎక్స్పీరియన్స్ బోధన సిబ్బంది తో ప్రైవేట్ కార్పొరేట్ హైదరాబాద్ కళాశాలలకు దీటుగా మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినులు పావని, యామిని, సమత, సంధ్య, నాగమణి, చైతన్య, రక్షిత, స్రవంతి, దీక్షిత శ్రీ సాయి ఆట పాటలతో బతుకమ్మ ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జి ప్రసాద్, శ్రీనివాస్, కళాశాల ఏవో చిరంజీవి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ చైతన్య , డిడియుజికెవై కళాశాల సిబ్బంది చరణ్, కోటి, రేష్మా, రమాదేవి, ఈశ్వరి, హేమలత విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను,పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్. అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు. సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్,సతీష్, రమేష్,అక్షయ్,ఖలీం, షైక్ రబ్బానీ,షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరులకు 'డబుల్ బొనాంజా'

న్యూఢిల్లీ

తదుపరి తరం వస్తు సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలతో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం పుంజుకోనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా ఇది అతిపెద్ద, కీలకమైన అడుగు అని అభివర్ణించారు. దేశ సౌభాగ్యం కోసం స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచే అమల్లోకి రాబోతున్నాయని, నిత్యావసరాల ధరలు తగ్గుతాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. నవరాత్రులను పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'స్వదేశీ' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకుంటే దేశ ఆర్థిక ప్రగతికి నూతన బలం చేకూరుతుందని వెల్లడించారు. దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి దుకాణాన్నీ స్వదేశీ వస్తువులతో అలంకరించాలని పిలుపునిచ్చారు. రూ.12 లక్షల దాకా ఆదాయంపై ఇప్పటికే పన్ను మినహాయింపు ఇచ్చామని, ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చామని, ఈ రెండూ దేశ పౌరులకు 'డబుల్ బోనాంజా' అని స్పష్టంచేశారు. దీనివల్ల ఖర్చులు తగ్గి, డబ్బులు ఆదా చేయడం పెరుగుతుందని, తద్వారా ప్రజలు వారి కలలు నిజం చేసుకోవడానికి అవకాశం దక్కుతుందని వ్యాఖ్యానించారు. రెండు కీలక నిర్ణయాల వల్ల ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

**నాగరిక్ దేవో భవ**

"మన దేశం స్వావలంబన సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి. తయారీ రంగాన్ని మరింతగా ప్రోత్సహించాలి. ప్రజలు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు విస్తృతంగా ఉపయోగించాలి. స్వదేశీ ఉత్పతుల కొనుగోలు, విక్రయం మన ధ్యేయం కావాలి. మన దేశంలో తయారైన వస్తువులు, సరుకులే వాడుకుంటున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకోవాలి. అప్పుడు మన దేశం ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది. నాగరిక్ దేవో భవ(ప్రజలే దేవుళ్లు) అనేదే మా విధానం. ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతోనే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఈ నిర్ణయంతో కీలకమైన నిత్యావసర వస్తువులు, సేవల ధరలు తగ్గుతాయి. నిర్మాణం, ఆరోగ్య రంగంలోనూ ఖర్చులు తగ్గిపోతాయి. సోమవారం నుంచి 'జీఎస్టీ సేవింగ్స్ ఫెస్టివల్' ప్రారంభం కానుంది. ప్రతి కుటుంబానికీ సంతోషం తీసుకొస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ కోసం ఈ నవరాత్రుల్లో తొలి రోజు దేశం కీలకమైన అడుగు వేయబోతోంది. మీకు ఇష్టమైన వస్తువులు తక్కువ ధరకే కొనుక్కోవచ్చు. పేదలు, మధ్య తరగతి, యువత, రైతులు, మహిళలు, వ్యాపారులు, దుకాణదారులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతారు. దేశంలో సులభతర వాణిజ్యం ఊపందుకుంటుంది. భారీగా పెట్టుబడులు వస్తాయి" అని మోదీ చెప్పారు.

**బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు..**

"2017లో జీఎస్టీ సంస్కరణలు ఆరంభించాం. చరిత్ర లిఖించడానికి అప్పుడే అడుగు పడింది. ఒకే దేశం%–%ఒకే పన్ను అనే స్వప్నాన్ని జీఎస్టీ నిజం చేసింది. గతంలో రకరకాల పన్నులు, సుంకాల వల్ల వ్యాపారులకు, వినియోగదారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. పన్నుల భారాన్ని వ్యాపారులు జనంపైనే వేసేవారు. జీఎస్టీతో ఆ కష్టాలకు చరమగీతం పాడేశాం. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఓ విదేశీ పత్రికలో వార్త చదివా. బెంగళూరు నుంచి 570 కిలోమీటర్ల దూరంలోని హైదరాబాద్‌కు సరుకులు చేరవేయడం ఓ కంపెనీకి పెద్ద సవాలుగా మారిందని అందులో రాశారు. పలు రకాల పన్నులు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దానికి బదులు తొలుత యూరప్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు చేర్చడమే సులభమని ప్రస్తావించారు. అందుకే పన్నులపరంగా అవరోధాలు తొలగించాలని నిర్ణయించాం. అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో చర్చించి, జీఎస్టీని తీసుకొచ్చాం" అని ప్రధాన మంత్రి 'మోదీ వివరించారు.

**ఇకనుంచి 5, 18% శ్లాబ్‌లే..**

'సంస్కరణలతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) సైతం ప్రయోజనం పొందుతాయి. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎంఎస్ఎంఈలను కోరుతున్నా. స్వావలంబన భారత్ నిర్మాణంలో ఎంఎస్ఎంఈలదే కీలక పాత్ర. సాధ్యమైనంత ఎక్కువగా మన దేశంలోనే వస్తువులు ఉత్పత్తి చేయాలి. మనం ఉపయోగించుకుంటున్న వస్తువు ఎక్కడ తయారైందో ప్రజలు తెలుసుకోవాలి. నిత్యం వాడుతున్న దువ్వెన ఎక్కడ తయారు చేశారో కూడా చాలామందికి తెలియదు. విదేశీ వస్తువులకు ప్రాధాన్యం వేయడం సరైంది కాదు. ఇకపై స్వదేశీ ఉత్పత్తులకే పెద్దపీట వేద్దాం. తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రయోజనం ప్రజలకు దక్కేలా పరిశ్రమ వర్గాలు చొరవ చూపుతుండడం సంతోషంగా ఉంది. ఇకనుంచి 5 శాతం, 18 శాతం ట్యాక్స్ శ్లాబ్‌లే ఉంటాయి. గతంలో 12 శాతం పన్ను శ్లాబ్‌లో ఉన్న 99 శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబ్‌లోకి తీసుకొచ్చాం. ఫలితంగా వాటి ధరలు గణనీయంగా తగ్గిపోతాయి' అని మోదీ అన్నారు.

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్..

న్యూఢిల్లీ

బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్–నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలిచ్చింది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10–15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయించారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశాలిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరిసారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002–2004 మధ్య జరిగింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

## ఎల్టీటీఈ పునరుద్ధరణకు యత్నం

**చెన్నై:** నిషేధిత తమిళ ఉగ్రవాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) పునరుద్ధరణకు శ్రీలంక మహిళ ప్రయత్నించింది. నకిలీ పాస్‌పోర్ట్ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఆమెపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఆమెను ప్రశ్నించనున్నది. శ్రీలంక జాతీయురాలైన లెచ్చుమనన్ మేరీ ఫ్రాన్సిస్కా 2019 డిసెంబర్‌లో టూరిస్ట్ వీసాపై భారత్‌కు వచ్చింది. అయితే వీసా గడువు ముగిసిన తర్వాత కూడా చెన్నైలో ఉండటంతో పాటు నకిలీ పత్రాల ద్వారా భారత్ పాస్‌పోర్ట్ పొందింది. ఈ నేపథ్యంలో 2021 అక్టోబర్‌లో చెన్నై విమానాశ్రయంలో మేరీ ఫ్రాన్సిస్కాను తమిళనాడు సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. భారత్‌లో అక్రమంగా నివసించడం, నకిలీ పాస్‌పోర్ట్ పొందడం వంటి నేరాలపై ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా, నిషేధిత ఎల్టీటీఈ పునరుద్ధరణ, ఆ సంస్థ కార్యకలాపాలకు వనరులను సమీకరించడానికి మేరీ ఫ్రాన్సిస్కా కుట్ర పన్నినట్లు దర్యాప్తులో బయటపడింది. యాక్టివ్‌గా లేని బ్యాంకు ఖాతాలను యాక్సెస్ చేయడం, ఎల్టీటీఈ క్యాడర్ల పునఃసమూహానికి సహాయపడేందుకు నిధులు మళ్లించేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలున్నాయి. ఆమె వాంగ్మూలాల ఆధారంగా టీ కెన్నిస్టన్ ఫెర్నాండో, కే బాస్కరన్ సహా మరో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. డెన్మార్క్‌లో స్థిరపడిన శ్రీలంక తమిళుడు, మాజీ ఎల్టీటీఈ కార్యకర్త ఉమాకాంతన్‌తో శ్రీలంక మహిళకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఉమాకాంతన్ సూచనల మేరకు పనిచేస్తున్న ఫ్రాన్సిస్కా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లోని నిష్క్రియాత్మక ఖాతా నుంచి రూ.42 కోట్లకు పైగా మళ్లించేందుకు ప్రయత్నించినట్లు ఎన్ఐఏ ఆరోపించింది. ఈ కుట్రలో భాగంగా సహచరులకు విదేశీ చెల్లింపులు ఆమె జరిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, 2021 అక్టోబర్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి పుళల్ సెంట్రల్ జైలులో మేరీ ఫ్రాన్సిస్కా ఉన్నది. ఎల్టీటీఈ పునరుద్ధరణ కోసం మనీలాండరింగ్‌కు ఆమె పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. దీంతో జైలు ఆవరణలో రెండు రోజుల పాటు ఆమెను ప్రశ్నించేందుకు కోర్టు అనుమతిని ఈడీ కోరింది. దీనికి అంగీకరించిన కోర్టు 'విచిత్రమైన కేసు'గా అభివర్ణించింది. ఫ్రాన్సిస్కా విచారణ కోసం ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర అవసరమైన పరికరాలను ఈడీ అధికారులు జైలులోకి తీసుకెళ్లడానికి కోర్టు అనుమతించింది.

## కొచ్చి వాటర్ మెట్రో సరికొత్త రికార్డు

**కొచ్చి :** కేరళలోని కొచ్చి వాటర్ మెట్రో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. వాటర్ మెట్రో ప్రారంభించిన 29 నెలల్లోనే 50 లక్షల ప్రయాణికులను గమ్య స్థానాలకు తీసుకెళ్లిందని సంబంధిత అధికారులు ఆదివారం తెలిపారు. ఈ 50 లక్షల మెలురాయి ప్రయాణికునిగా ఆస్ట్రేలియాకు చెందిన నైనా నిలిచారు. శనివారం మధ్యాహ్నం ఫోర్ట్ కొచ్చికి ప్రయాణించేందుకు హైకోర్టు టెర్మినల్‌లో నైనా టిక్కెట్ కొనుగోలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కొచ్చి మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ లోక్‌నాథ్ బెహెరా నైనాకు ఒక బహుమతినిచ్చారు. పరిమిత సంఖ్యలో, రూట్లలో నడుస్తున్నప్పటికీ, వాటర్ మెట్రో సౌకర్యవంతమైన , అధిక నాణ్యత ప్రయాణ అనుభవాన్ని అందించడం కారణంగా ఈ విజయం సాధ్యమైందని బెహెరా పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం ఏప్రిల్ 2023, ఏప్రిల్ 25న ప్రారంభించిన కొచ్చి వాటర్ మెట్రో స్థానికులతో పాటు పర్యాటకులలో ప్రజాదరణ పొందింది.

# కొత్త వారికే వీసా వార్షిక రుసుము

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1 బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో వైట్‌హౌస్ కీలక ప్రకటన చేసింది. నేటి నుంచి హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తి లక్ష డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) ఫీజు చెల్లించాల్సి ఉంది. అయితే, ఈ పెంపు కొత్తగా దరఖాస్తు చేసే విదేశీ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. ఇప్పటికే హెచ్1–బీ వీసా ఉన్నవారికి తాజా పెంపు వర్తించదని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు తాజాగా విడుదల చేసిన 'ప్రోక్లమేషన్ ఆఫ్ రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' ప్రకటన ప్రకారం హెచ్ 1బీ వీసాలపై కీలకమైన పరిమితులు విధించింది. ట్రంప్ ఆదేశాలను అమలు చేసే యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారికంగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఆ మార్గ దర్శకాల ప్రకారం.. హెచ్ 1 బీ వీసా పొందిన ఈ ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చింది.

మినహాయింపులు:

అమెరికా పౌరుల జీవిత భాగస్వాములు, పిల్లలు

అమెరికాలో స్థిర నివాసం ఉన్న వ్యక్తులు

వ్యవసాయం, మాంసం ప్రాసెసింగ్, ప్యాకింగ్ హౌసులు, రవాణా వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు మినహాయింపు

ఆరోగ్య సంరక్షణ రంగంలోకి వచ్చే ముఖ్యమైన విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది.

ఈ నిబంధనలు అమెరికాకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్న కొత్త వీసా దారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే దాఖలైన కానీ ఇంకా వీసా పొందని ధరఖాస్తు దారులకు మాత్రమే వర్తిస్తుంది.

ఏమిటీ హెచ్–1బీ వీసా?

విదేశీ నిపుణులను అమెరికాలోని కంపెనీలు ఉద్యోగాల్లో నియమించుకోవడానికి వీలుగా 1990వ దశకంలో అమెరికా ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ చట్టం ద్వారా హెచ్%–%1బీ వీసాలను ప్రవేశపెట్టింది. ఈ వీసాలతో లక్షలాది మంది విదేశీయులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించారు. ఇక్కడే స్థిరపడ్డారు. క్రమంగా పౌరసత్వం కూడా పొందారు. హెచ్%–%1బీ వీసా దరఖాస్తు ఫీజు ప్రస్తుతం 2 వేల డాలర్ల నుంచి 5 వేల డాలర్ల (రూ.1.76 లక్షలు%–% రూ.4.40 లక్షలు) దాకా ఉంది. తొలుత మూడేళ్ల కాలానికి హెచ్%–%1బీ వీసా జారీ చేస్తారు. అవసరాన్ని బట్టి మరో మూడేళ్లు పొడిగిస్తారు. ఈ వీసాలతో అత్యధికంగా ప్రయోజనం పొందుతున్నది భారత నిపుణులే. ఆ తర్వాత చైనా నిపుణులు ఉంటున్నారు. భారత్‌లో ఇంజనీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థుల కల హెచ్–1బీ వీసా అంటే అతిశయోక్తి కాదు. దీని గురించి తెలియనివాళ్లు దాదాపు ఉండరు. సాధారణంగా హెచ్–1బీ వీసా దరఖాస్తు ఫీజుతోపాటు ఇతర రుసుములను కంపెనీలే భరిస్తాయి. ఇకపై దీనికోసం ఏటా ఒక్కో విదేశీ ఉద్యోగిపై రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి రావడం అమెరికా సంస్థలకు పెనుభారమే. అది పరోక్షంగా విదేశీ ఉద్యోగులకు.. ముఖ్యంగా భారతీయులకు నష్టం చేకూర్చనుంది. కంపెనీల అవసరాలు తీర్చేలా అత్యధిక ప్రతిభాపాటవాలు ఉంటే తప్ప హెచ్%–%1బీ వీసాతో అమెరికాలో ఉద్యోగం పొందడం దుర్లభమేనని అంటున్నారు.

# మిడిల్ క్లాస్‌కు మెలోడీ!




-మొదటిపేజీ తరువాయి

పన్నురేట్లుండాలని మొదట లకిక్ష్యంచినా సాధ్యం కాలేదు. తాజా సవరణలతో అది సాధ్యమై జీఎస్టీ శ్లాబ్‌లు 3కు తగ్గాయి. తక్కువ శ్లాబ్‌లుంటే పాలన, ధరల నిర్ణయం, బిల్లింగ్ సులువవుతుంది. పన్ను అధికారులపైనా భారం తగ్గుతుంది. జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాల్లో అత్యంత ప్రధానమైనది.. 12 శాతం, 28 శాతం పన్ను రేట్లను పూర్తిగా తొలగించటం. కొన్ని విలాస, అనారోగ్య (సిన్) వస్తువుల కోసం 40 శాతం పన్ను రేటును చేర్చటం. వాస్తవంగా చూస్తే చాలావరకూ ఆహార పదార్థాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ 5% పరిధిలోకి వచ్చాయి. కొన్నింటిపై పన్నే లేకుండా చేశారు. గతంలో వీటిపై 12, 28 శాతం పన్ను రేట్లుండేవి. ఇది అత్యధికులకు ఊరటే. ఇక కొన్ని విలాస వస్తువులు, కూల్‌డ్రింక్స్, టొబాకో ఉత్పత్తులు, పాన్ మసాలా వంటివి మాత్రం 28 శాతం పన్ను పరిధిలో ఉండగా ఇపుడు 40 శాతం శ్లాబ్‌లోకి వెళ్లాయి.

**తగ్గింపు ప్రయోజనాలు ఎక్కువే...**

ముఖ్యంగా ప్రాణాధార ఔషధాలపై పన్ను భారం తొలగిపోనుంది. మరెన్నో ఔషధాలు, వైద్య పరికరాలు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులైన టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్, సబ్బులు, షాంపూలు, హెయిర్ ఆయిల్, టాల్కమ్ పౌడర్, షేవింగ్ క్రీమ్‌తో పాటు నెయ్యి, పన్నీరు, బటర్, నమ్కీన్, కెచప్, డ్రై ఫ్రూట్స్, కాఫీ దగ్గర్నుంచి.. పెద్ద సైజు టీవీలు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, కార్ల వరకు మొత్తం 375 ఉత్పత్తుల ధరలు గతంతో పోల్చితే తగ్గనున్నాయి. ఈ తగ్గింపు వల్ల జనం చేతుల్లో మరికొంత డబ్బు మిగులుతుంది కనక ఇది సేవింగ్స్‌లోకి, స్టాక్ మార్కెట్లోకి మళ్లే అవకాశం ఉందనేది ప్రభుత్వం అంచనా. అంతిమంగా ఇది ఆర్థిక వృద్ధికి దారితీయాలనేది లక్ష్యం. అయితే అదే తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు తగ్గిపోకూడదు కనక విలాస, అనారోగ్య వస్తువులపై ఏకంగా పన్ను శాతం 40కి పెంచారు.

**ధర పెరిగే వస్తువులివీ..**

బీడీ మినహా సిగరెట్లు, సిగార్లు, గుట్కా, పాన్ మసాలా, నికొటిన్ ఉత్పత్తులు గతంలో ఉన్న 28 శాతం నుంచి 40 శాతానికి చేరాయి. అయితే ఈ పెంపు ప్రస్తుతానికి అమల్లోకి రాదు. బీడీలపై పన్నును మాత్రం 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. బిహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో సిగరెట్లు తాగేవారికన్నా బీడీలు కాల్చేవారు దాదాపు మూడురెట్లు ఎక్కువనేది గమనార్హం.

కార్బొనేటెడ్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, కెఫైన్ ఆధారిత పానీయాలను 28 నుంచి 40 శాతంలోకి చేర్చారు.

? లాటరీ టికెట్లు, కేసినో సేవలు, ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారాలపై పన్ను రేటు 40 శాతంగా నిర్ణయించారు. 1,500 సీసీకన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న ఎస్‌యూవీలు, హై%–%ఎండ్ కార్లపై ఇకపై 40 శాతం జీఎస్టీ అమలవుతుంది. ఫ్యాట్స్, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఫాస్ట్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ స్నాక్స్ కూడా ఇకపై 40 శాతం శ్లాబ్‌లోకి వస్తాయి.

**మధ్యతరగతిపై ప్రభావమెంత?**

మధ్య తరగతి ప్రజలకు ఈ సవరణల్లో ఎక్కువ లాభం తెచ్చేవి ఏవైనా ఉన్నాయంటే అవి కిరాణా సరుకులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులే. చాలా వస్తువులు 18, 12 శాతాల నుంచి 5 శాతం పరిధిలోకి రావటమే ఇందుకు కారణం. ఇక ఔషధాలు, బీమా రూపేణా కలిసొచ్చేది ఎక్కువే. అందుకే ప్రతినెలా కొంత కచ్చితంగా ఆదా అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. పట్టణ మధ్య తరగతి కుటుంబాల్లో ఈ నెలవారీ ఆదా మందులను కూడా పరిగణనలోకి తీసుకుంటే రూ.1700 నుంచి రూ.2200 వరకూ ఉండవచ్చనేది నిపుణుల అంచనా. పైపెచ్చు ఈ జీఎస్టీ సవరణల్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అందుకే ఏ వస్తువుపై ఎంత తగ్గిందనేది ప్రతి తయారీదారూ కచ్చితంగా ప్రకటించాలనే నియమాన్ని పెట్టింది. ఈ మేరకు తయారీదారులు రకరకాల ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా విస్తృత ప్రచారం కల్పిస్తోంది. పైపెచ్చు ఉత్పత్తిదారులు తగ్గించినా రిటైల్ అమ్మకందారులు తగ్గించకపోతే పన్ను తగ్గింపు ప్రయోజనం జనానికి చేరదు కనక ఈ అమలు తీరును 6 నెలల పాటు నిశితంగా పర్యవేక్షించనుంది కూడా.

**ఏవి చౌకగా లభిస్తాయంటే..**

వెన్న, నెయ్యి, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, యూహెచ్‌టీ మిల్క్ వంటివి గతంలో 12, 5 శాతాల్లో ఉండగా ఇపుడు 5, సున్నా శాతాల్లోకి వచ్చాయి. బిస్కెట్లు, కేక్‌లు, పాస్తా, ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్ వంటి బ్రేక్‌ఫాస్ట్ సిరెల్స్, చీజ్ పఫ్‌లు, పలు రకాల కన్ఫెక్షనరీ ఉత్పత్తులు గతంలో ఉన్న 18 నుంచి 5 శాతానికి దిగివస్తాయి. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులైన షాంపూలు, తల నూనె, టూత్‌పేస్ట్, సబ్బులు చాలావరకూ గతంలో 18 శాతంలో ఉండగా ఇపుడు 5 శాతం పరిధిలోకి వచ్చాయి. ఆహార దినుసులతో పాటు శీతల పానీయాల పరిధిలోకి రాని జ్యూస్‌లు, మొక్కల ఆధారిత మిల్క్ డ్రింక్‌లు, పలురకాల డ్రైఫ్రూట్స్ గతంలో 12, 28 శాతాల్లో ఉండగా ఇపుడు 5 శాతానికి వచ్చాయి. చిన్న, మిడ్‌సైజ్ కార్లపై గతంలో ఉన్న 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించారు. వాహనాల ధర ఎక్కువ కనక ఈ పన్ను తగ్గింపు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే దాదాపు అన్ని కంపెనీలూ జీఎస్టీ సవరణకు అనుగుణంగా తమ ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.

32 అంగుళాలకు మించి ఉన్న టీవీలపై ఇప్పటి వరకు ఉన్న 28 శాతం జీఎస్టీ కాస్తా 18 శాతం కిందకు వచ్చింది. దీంతో వాటి మోడళ్ల ఆధారంగా రూ.2,500 నుంచి రూ.85,000 వరకు ధరలు తగ్గాయి. ప్రముఖ కంపెనీలు సోనీ, ఎల్‌జీ, ప్యానాసోనిక్ ఇప్పటికే కొత్త ధరలను ప్రకటించాయి. ఏసీలు, కొన్ని రకాల వాషింగ్ మెషీన్లపైనా జీఎస్టీ 28% నుంచి 18 శాతానికి తగ్గింది. నిర్మాణంలోకి వినియోగించే సిమెంట్, ఇతర బిల్డింగ్ మెటీరియల్స్‌పైనా జీఎస్టీ తగ్గించడమనేది ఇళ్ల మార్కెట్‌కు అనుకూలించనుంది.

**ముందు వరుసలో కార్ల కంపెనీలు...**

మారుతి సుజుకీలో ప్రారంభ శ్రేణి కార్లు అయిన ఎస్‌ప్రెస్సోపై రూ.1,29,600, ఆల్టో కే10పై రూ.1,07,600 వరకు ధర తగ్గింది. గ్రాంట్ విటారాపై రూ.1.07 లక్షలు, ఎక్స్‌ఎల్ 6పై రూ.52,000, ఎర్టిగాపై రూ.46,400 వరకు ధర తగ్గిస్తున్నట్టు కంపెనీ ప్రకటించింది. ఇతర అన్ని మోడళ్లపైనా ధరలు తగ్గాయి. టాటా మోటార్స్ తన పంచ్ ఎస్‌యూవీపై రూ. 85,000, నెక్సాన్‌పై రూ.1.55 లక్షల వరకు ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కర్వ్‌పై రూ.65,000, హ్యారియ ర్, సఫారీ ధరలు రూ.1.45 లక్షల వరకు తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా తన మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.1.56 లక్షల వరకు తగ్గించింది. ఇందులో పాపులర్ మోడల్ బొలెరో ధర రూ.1.27 లక్షలు తగ్గింది. థార్ డీజిల్ వేరియంట్లపై రూ.1.35 లక్షల వరకు తగ్గింది. కియా కార్ల ధరలు రూ.4.48 లక్షల వరకు చౌక అవుతున్నాయి. మెర్సెడెస్ బెంజ్ తన విలాస కార్లు ఏ%–%క్లాస్‌పై రూ.2 లక్షల వరకు, ఎస్%–%క్లాస్‌పై రూ.10 లక్షల వరకు ధరలు తగ్గించింది. బీఎండబ్ల్యూ కార్ల ధరలు రూ.13.6 లక్షల మేర తగ్గాయి. జాగ్వార్ ల్యాండ్ రోవర్ వాహన ధరలు రూ.4.5%–%30.4 లక్షల మధ్య తగ్గాయి. హీరో మోటోకార్ప్ బైక్‌లు, స్కూటర్ల ధరలు రూ.15,743 వర కు, హోండా మోటార్ సైకిల్ వాహన ధరలు 350 సీసీలోపు ఉన్న వాటిపై రూ.18,800 వరకు తగ్గాయి.

**వీటిపై ఇక నో జీఎస్టీ**

జీవిత బీమా, ఆరోగ్య బీమాపై ఇప్పటి వరకు 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండగా, పూర్తి మినహాయింపు ఇచ్చారు. దీంతో ఈ మేరకు పాలసీ ప్రీమియం ధరలు తగ్గుతాయి. జీవిత బీమా పాలసీల్లోనూ ఎన్నో రకాలున్నాయి. వీటిపై భిన్నమైన జీఎస్టీ అమలవుతోంది. టర్మ్ ఇన్సూరెన్స్‌పై 18 శాతం... ఎండోమెంట్ ప్లాన్లపై మొదటి ఏడాది 4.5 శాతం.. రెండో ఏడాది నుంచి 2.25 శాతం చొప్పున కాల వ్యవధి ముగిసే వరకు ప్రీమియంపై జీఎస్టీ చెల్లించాల్సి వచ్చేది. సింగిల్ ప్రీమియం పాలసీలపై 1.8 శాతం, యులిప్ ప్లాన్లపై (పెట్టుబడి భాగం కాకుండా, బీమా రక్షణ చార్జీలపైనే) 18 శాతం అమల్లో ఉంది. వీటన్నింటిపై జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు. ఇకపై ఈ మేరకు ప్రీమియం భారం తగ్గుతుంది. కేన్సర్, జన్యు సంబంధిత, అరుదైన వ్యాధులు, గుండె జబ్బులకు వినియోగించే 33 ఔషధాలను జీఎస్టీ నుంచి మినహాయించారు. వీటికి తోడు 12 శాతం పరిధిలో ఉన్న పలు ఔషధాలను 5 శాతం శ్లాబుకు మార్చడంతో ఈ మేరకు ఉపశమనం లభించనుంది. గ్లూకో మీటర్లు, డయాగ్నోస్టిక్స్ కిట్లు కూడా 5 శాతం కిందకు మారాయి. ఈ మేరకు ఎంఆర్‌పీలను సవరించాలని, లేదంటే పాత ఎంఆర్‌పీ రేట్లపై తగ్గించి విక్రయించాలని (సెప్టెంబర్ 22 నుంచి) ఔషధ కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది.

# చిత్తూచిత్తూల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ

-మొదటిపేజీ తరువాయి

అట్టహాసంగా శ్రీకారం చుట్టింది. పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊరిలో, ప్రతి వీధిలో పండగ శోభ సంతరించుకోగా.. ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వరంగల్ వేయి స్తంభాల గుడి ఆవరణలో రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ధనసరి అనసూయ(సీతక్క), కొండా సురేఖ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల, సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ అలే ఖ్య తదితరులు పాల్గొన్నారు. వేయి స్తంభాల గుడి వద్దకు బతుకమ్మలతో వచ్చిన మంత్రులు సీతక్క, సురేఖ.. ఆ తర్వాత మహిళలతో కలిసి కాసేపు బతుకమ్మ ఆడారు. వేయి స్తంభాలు గుడి పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఇక, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతీలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో బహుజన బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. బహుజన బతుకమ్మ వ్యవస్థాపక అధ్యక్షురాలు విమలక్క ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రామంలో అమరులైన సంజీవ్, జాన్సన్, అక్తర్, కనకయ్యను వేడుకలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గుర్తు చేసుకుని ఆమె కంటతడి పెట్టుకున్నారు. ఇక, బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ



వేడుకలు ఘనంగా జరిగాయి.

**బతుకమ్మను కాదని యూరియా కోసం క్యూకట్టి**

యూరియా కోసం రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలకు నిదర్శనంగా నిలిచే ఘటన ఇది. బతుకమ్మ అంటేనే ఆడవారి పండుగ. అలాంటిది వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మహిళలు మాత్రం బతుకమ్మ పండుగను పక్కనపెట్టి మరీ యూరియా కోసం క్యూలు కట్టారు. గ్రామానికి సోమవారం ఉదయం యూరియా వస్తుందని, టోకెన్లు ఇస్తామని వ్యవసాయాధికారులు గ్రామ వాట్సాప్ గ్రూపులో ఆదివారం రాత్రి ఓ మెసేజ్ పెట్టారు. అంతే, అప్పటిదాకా బతుకమ్మ ఆడుతూ సందడిగా గడిపిన మహిళలంతా ఆటపాటలను ఎక్కడికక్కడ ఆపేసి యూరియా టోకెన్ల కోసం గ్రామంలోని ఎరువుల గోదాము వద్ద రాత్రి తొమ్మిది గంటలప్పుడు క్యూకట్టారు.

# ప్రభుత్వ భూములెన్ని?!

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ యంత్రాంగం వెలికితీస్తోంది. ప్రభుత్వానికి చెందినవి ఎన్ని ఉన్నాయి.. మిగులు ఎంత ఉందో నమోదు చేస్తోంది. పేదలకు పంపిణీ చేసిన భూములున్నాయా, అన్యాక్రాంత మయ్యాయా అనే వివరాలనూ సిబ్బంది సేకరిస్తున్నారు. రాష్ట్రంలో 2014 తరువాత నిషేధిత జాబితాను సవరించలేదు. భూదాన్, వక్ఫ్, దేవాదాయశాఖకు చెందిన భూముల్లో పెద్దఎత్తున ఆక్రమణలు చోటుచేసుకోవడం, నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు, పట్టాలు జారీ అయిన ఉదంతాలు చోటుచేసుకున్నాయి. కోర్టులో పలు వ్యాజ్యాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి నిషేధిత జాబితాను రెవెన్యూశాఖ నవీకరిస్తోంది. భారత స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టం-1908 ప్రకారం నిషేధిత జాబితా(సెక్షన్-22ఏ(1))ను అమలు చేయాల్సి ఉంటుంది. ఈ జాబితాలో ప్రభుత్వం చేర్చిన భూముల రిజిస్ట్రేషన్లు, యాజమాన్య హక్కుల మార్పిడిని సంబంధిత అధికారులు అమలు చేయరు. ప్రధానంగా ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు ఈ జాబితా కీలకం.

**నమోదుకు కలెక్టర్ల ఆదేశాలు**

రెవెన్యూశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నిషేధిత జాబితాలను నవీకరించాలని తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. సర్వే నంబరు, సబ్ డివిజన్, పట్టణం/మండలం, ఇంటి నంబరు, భూయజమాని/భూమి పొందినవారు, విస్తీర్ణం, ఏ పద్ధతిన భూమి సంక్రమించింది అనే వివరాలను ఐదు ఫార్మాట్లలో 22ఏ(1)లోని ఏ నుంచి సీ సబ్-సెక్షన్లలోని నిబంధనలను అనుసరించి నమోదు చేస్తున్నారు.

1. ప్రభుత్వం పంపిణీ చేసిన ఎసైన్డ్ భూములు, షెడ్యూల్ ప్రాంతాల్లోని భూములు, వాటిలో ఉన్న యజమానుల వివరాలు
2. ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేసినవి, వాటికి సంబంధించిన గెజిట్లు
3. వక్ఫ్, దేవాదాయశాఖ, భూదాన్‌భూములు
4. సీలింగ్ భూముల వివరాలు
5. భూసేకరణ ద్వారా ప్రభుత్వ ఖాతాలో చేరిన భూముల వివరాలు, వాటి నోటిఫికేషన్లు.

# దంచికొట్టిన వాన





హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో 11.2 సెం.మీ., మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో 10.8 సెం.మీ, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో 10 సెం.మీ. వర్షపాతం నమోదైంది. నారాయణపేట, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇద్దరు మహిళలు పిడుగుపాట్లకు మృతిచెందారు. సోమవారం కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు, పలు కాలనీలు జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపించాయి. నాచారం, హయత్‌నగర్, కాప్రా, మల్లాపూర్, గాంధీనగర్, గౌతమ్‌నగర్, మీర్జాల్‌గూడ, వెంకటగిరి ప్రాంతాల్లో రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హయత్‌నగర్ డిఫెన్స్ కాలనీలో 8.7 సెంమీ, కాప్రాలో 7, చర్లపల్లిలో 6.1, ఉప్పల్‌లో 5.9, మల్కాజిగిరిలో 5.5 సెం.మీ. వర్షం కురిసింది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గార్ల వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. లోలెవల్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నడివాడలో గాలివాన బీభత్సం సృష్టించడంతో వంద ఎకరాల్లో మొక్కజొన్న నేలవాలింది. మరో 50 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. వరి చేలు నీట మునిగాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోదాడ-మిర్యాలగూడ రహదారిపై నీరు నిలిచింది. నాగర్‌కర్నూల్ జిల్లా సరిహద్దులోని శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ఆదివారం 2.76 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా ప్రాజెక్టు పది గేట్లను తెరిచి 2,75,700 క్యూసెక్కులను కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 65,626 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం ఉదయం 26 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల చేస్తున్నారు.

**25న అల్పపీడనం**

ఈ నెల 25 నాటికి తూర్పు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ ఒడిసా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో 27 నాటికి తీరం దాటుతుందని పేర్కొంది. మరోవైపు, సోమవారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**పిడుగుపాట్లకు ఇద్దరు మహిళల మృతి**

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం పెండల్‌వాడ గ్రామానికి చెంది న నిర్మల (33), సంతోష్ దంపతులు ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. నిర్మల సెల్‌ఫోన్ మరిచిపోవడంతో పొలం వద్దకు వెళ్లింది. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో ఆమె సెల్‌ఫోన్ తీసుకుని చెట్టు కింద నిలబడింది. ఆ సమయంలో పిడుగుపడి ఆమె అక్కడికక్కడే మరణించింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గోలపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురవడంతో వరి చేలో కలుపు తీస్తున్న శంకరమ్మ(30), నాగమ్మ(32) సమీపంలోని చెట్టు కిందికి వెళ్లి నిలబడ్డారు. పిడుగుపడటంతో శంకరమ్మ అక్కడికక్కడే మృతిచెందింది.

# ఈఎస్ఐ డిస్పెన్సరీలకు గ్రహణం!



హైదరాబాద్

కార్మికుల సంఖ్యకు అనుగుణంగా మరిన్ని డిస్పెన్సరీల ఏర్పాటుకు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) అన్ని రకాల అనుమతులు జారీ చేసినప్పటికీ.. రాష్ట్ర యంత్రాంగం ఉదాసీనతతో వాటి ఏర్పాటుకు గ్రహణం పట్టుకుంది. కోవిడ్%-%19 సమయంలో కొత్తగా 18 డిస్పెన్సరీలను మంచిర్యాల, ఖమ్మం, ఆదిలాబాద్, హనుమకొండ, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేసుకోవచ్చని ఈఎస్ఐసీ స్పష్టం చేసింది. వీటి ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు ఈఎస్ఐసీ అంగీకరించింది. ఈ డిస్పెన్సరీలను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వహణకు సంబంధించిన బాధ్యతలను రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (డీఐఎంఎస్)కు ఈఎస్ఐసీ అప్పగించింది. అయితే ఇది జరిగి దాదాపు ఐదేళ్లు కావస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం వీటి ఏర్పాటు విషయంలో ఎలాంటి పురోగతి లేదు.

**నిరుపయోగంగా నిధులు..**

కొత్తగా డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలంటే అందుకు సంబంధించి అనువైన భవనం అవసరం. ఆ తర్వాత డాక్టర్‌తో పాటు సిబ్బందిని నియమించుకోవాల్సి ఉంటుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం పరిధిలోనీ ఈఐఎస్ఐసీ కేవలం ఆర్థిక సహకారం అందిస్తుండగా.. అందుకు సంబంధించిన కార్యాచరణను అమలు చేయాల్సిన బాధ్యత మాత్రం డీఐఎంఎస్‌దే. కానీ కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు డీఐఎంఎస్ ఎలాంటి కార్యాచరణను ఇప్పటివరకు అమలు చేయలేదు. కొత్త భవనాల ఏర్పాటును గాలికి వదిలేసిందని విమర్శలు వస్తున్నాయి. దాదాపు ఐదేళ్ల నుంచి ఈఎస్ఐసీ ప్రతి సంవత్సరం బడ్జెట్ రివిజన్‌లో భాగంగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ నిధులు వినియోగంలోకి రావడం లేదు. కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు భవనాల లభ్యత లేదని డీఐఎంఎస్ చెబుతోంది. మరోవైపు డిస్పెన్సరీల్లో పనిచేసేందుకు తాత్కాలిక పద్ధతిలో డాక్టర్లు, ఫార్మసిస్టులతో పాటు ఇతర సిబ్బందిని నియమించుకోవాల్సి ఉండగా... ఇప్పటివరకు నియామకాలకు సంబంధించి కనీసం ప్రకటన కూడా జారీ చేయలేదు. భవనాల లభ్యత లేదనే కారణంతో కొత్తగా 18 డిస్పెన్సరీల ఏర్పాటును డీఐఎంఎస్ అటకెక్కించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 71 డిస్పెన్సరీలున్నాయి. వీటి ద్వారా 21 లక్షల మంది కార్మికుల కుటుంబాలకు వైద్య సేవలందుతున్నాయి. డిమాండ్‌కు తగినట్లు డిస్పెన్సరీల ఏర్పాటులో భాగంగా వాటి సంఖ్యను ఈఎస్ఐసీ క్రమంగా పెంచుతోంది. కాగా, రాష్ట్రానికి మంజూరైన 18 సెంటర్లను అనేక ఏళ్లుగా ఏర్పాటు చేయకపోవడంతో మరిన్ని కేంద్రాల మంజూరుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో చందాదారులకు వేగవంతంగా వైద్య సేవలు అందడం కష్టతరంగా మారింది.

# రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో?

నల్గొండ

కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే  అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను  తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను  ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు.  మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.






# మరోసారి రిస్క్ చేస్తున్న రాజశేఖర్..

## వర్కౌట్ అయ్యేనా?

హీరో రాజశేఖర్ వెండితెరపై కనిపించి చాలా రోజులైంది. ఆయన హీరోగా నటించిన చివరి చిత్రం 'శేఖర్'. 2022లో ఈ మూవీ రిలీజైంది. ఆ తర్వాత ఆయన హీరోగా నటించిన చిత్రాలేవి ప్రేక్షకుల ముందుకు రాలేదు కానీ నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'(2023)లో క్యామియో రోల్ ప్లే చేసి ఆకట్టుకున్నాడు. చాలా కాలం తర్వాత రాజశేఖర్ మళ్లీ ఓ సినిమా చేయబోతున్నాడట. అది కూడా రీమేక్. తమిళ్‌లో పెద్ద హిట్ అయిన 'లబ్బర్ పందు' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట రాజశేఖర్. హరీష్ కళ్యాణ్– దినేష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'లబ్బర్ పందు' సినిమాను తమిళరాసన్ పంచముత్తు దర్శకత్వం వహించారు. గల్లీ క్రికెట్ బ్యాక్?డ్రాప్?తో వచ్చిన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారట. ఒరిజినల్‌లో దినేష్ చేసిన పాత్రను తెలుగులో రాజశేఖర్ చేస్తున్నారట. విశ్వదేవ్ రాచకొండ మాతృకలో అర్జున్ కళ్యాణ్ చేసిన పాత్రను చేస్తున్నాడట. రాజశేఖర్ తనయురాలే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుందట. ఓటీటీ వాడకం పెరిగిన తర్వాత రీమేక్ చిత్రాలేవి వర్కౌట్ కావడం లేదు. ఒక భాషలో హిట్టయిన సినిమాను..ఓటీటీలో అన్ని ప్రాంతాల వారు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో రాజశేఖర్ రిస్క్ చేసి రీమేక్ చేస్తున్నాడు. ఒకప్పుడు ఆయన రీమేక్ చేసిన చిత్రాలన్నీ సూపర్ హిట్‌గా నిలిచాయి. కానీ ఇప్పుడు పరిస్థితుల మారాయి. ఆయన రీమేక్ చేసిన గడ్డం గ్యాంగ్, శేఖర్ చిత్రాలు సైతం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. అయినా కూడా రాజశేఖర్ మళ్లీ రీమేక్‌నే నమ్ముకున్నాడు. మరి ఆయన రిస్క్ ఫలిస్తుందో లేదో చూడాలి.

## ఓటీటీలోకి ఫహాద్ ఫాజిల్ కొత్త మూవీ..

మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'ఓడుం కుతిర చాదుం కుతిర' ఈ సినిమాలో కొత్త లోకతో సూపర్ హిట్ అందుకున్న ల్యాణి ప్రియదర్శన్ రేవతి పిళ్లై కథానాయికలుగా నటించారు. ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 26 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది.

## ఇండియన్ ఐకాన్‌కు దక్కిన గౌరవం.. మోహన్ లాల్‌కు ఎన్టీఆర్ విషెస్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్‌కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. సినీ రంగంలో అందించే ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. నిజమైన ఇండియన్ సినిమా ఐకాన్‌కు దక్కిన గౌరవమని ట్వీట్ చేశారు. కాగా.. కేంద్ర ప్రభుత్వం 2023 ఏడాదికి గానూ సినీ పరిశ్రమలో అందించే అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన జనతా గ్యారేజ్ చిత్రంలో మోహన్ లాల్ కీలక పాత్రలో కనిపించారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2016లో వచ్చిన ఈ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించింది. కాగా.. మోహన్ లాల్ మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించారు.

## అట్లీకి బర్త్‌డే విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 21న అట్లీ పుట్టినరోజు కావడంతో బన్నీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు అట్లీ. ఈ సంవత్సరం నీకు గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మీరు సృష్టిస్తున్న సినిమాటిక్ మాయాజాలాన్ని అందరూ అనుభవించే వరకు వేచి ఉండలేను అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. అట్లీ గతంలో 'రాజా రాణి', 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ప్రస్తుతం అట్లీ అల్లు అర్జున్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో దీపిక పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది.





# దీపికా పదుకొణె స్థానంలో స్టార్ హీరోయిన్.. రేసులో ఇద్దరు

'కల్కి 2898 ఏడీ' సినిమా నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణెను తప్పించిన తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు అనే ప్రశ్న చాలామందిలో ఉంది. ఈ విషయంలో ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చ కూడా జరుగుతుంది. ఈ ఏడాది చివరిలో సీక్వెల్ షూటింగ్ ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పుడు సడెన్‌గా దీపికను తప్పించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కల్కిలో దీపికా పదుకొణె పర్ఫార్మెన్స్ చాలా బాగుందని, తన క్యారెక్టర్‌లో ఆమె లీనమై నటించారని టాక్ ఉంది. ఇప్పుడు ఆ స్థానాన్ని రీప్లేస్ చేసే ఏకైక హీరోయిన్ అనుష్క మాత్రమేనని సోషల్‌మీడియాలో చాలామంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. దీపిక పదుకొణెను రీప్లేస్ చేసే హీరోయిన్ కోసం కల్కి యూనిట్ ఇప్పటికే వేట మొదలు పెట్టింది. ఈ క్రమంలో సోషల్‌మీడియాలో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభాస్–అనుష్క కలిసి మరోసారి సినిమా చేస్తే చూడాలని అభిమానులతో పాటు నెటిజన్లు కూడా కోరుతున్నారు. బాహుబలి తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి ఎక్కడా కూడా కనిపించలేదు. అందువల్ల దీపిక స్థానాన్ని అనుష్కతో భర్తీ చేస్తే సినిమాకు మరింత జోష్ రావడం ఖాయం అంటున్నారు.బాహుబలిలో గర్భవతిగా అనుష్క కనిపించిన విషయం తెలిసిందే. కల్కిలో కూడా దీపిక గర్భవతిగానే కనిపిస్తుంది. దీంతో ఎక్కువ మంది ఇదే కంటిన్యూటీని కోరుకుంటున్నారు. 'కొత్త లోక' సినిమాతో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న 'కళ్యాణి ప్రియదర్శన్'ను కల్కి కోసం ఎంపిక చేసినా బాగుంటుందని కొందరు చెబుతున్నారు. కొత్త లోక సినిమాలో ఆమె సూపర్ యోధగా నటించి అభిమానులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో నయనతార, అలియా భట్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయంలో చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ త్వరలో అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది.



# రామ్ చరణ్ సరసన కృతి సనన్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ భారీ అంచనాలు క్రియేట్ చేసింది. ఇందులో చరణ్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్నాడు. అలాగే పక్కా మాస్ యాక్షన్ హీరోగా చాలా కాలానికి థియేటర్లలో విధ్వంసం సృష్టించేందుకు రెడీ అయ్యారు చరణ్. దీంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు. ఈ సినిమాతోపాటు చరణ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో చరణ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయనున్నారు. వీరిద్దరి కాంబోలో ఇదివరకు వచ్చిన రంగస్థలం సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరి కాంబో మరోసారి రిపీట్ కావడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. దీంతో ఇప్పుడు హీరోయిన్ ఎవరనే విషయంపై నెట్టింట చర్చ నడుస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఫిల్మ్ వర్గాల్లో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తుంది. ఈ సినిమాలో చరణ్ జోడిగా బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ ను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. గతంలో సుకుమార్, మహేష్ బాబు కాంబోలో వచ్చిన నేనొక్కడినే సినిమాతో కథానాయికగా పరిచయమైంది కృతి. ఆ తర్వాత దోచేయ్, ఆదిపురుష్ వంటి చిత్రాల్లో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన ఈ మూడు సినిమాలు అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్ కు మకాం మార్చిన కృతి.. ఇప్పుడు చాలా కాలం తర్వాత రామ్ చరణ్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com